

# MPEDA

## వార్తాలేఖ

సంపుటి 1/ సంచిక 2/ ఫిబ్రవరి 18

పేజీ 03

యు.ఎస్. నుంచి రొయ్యల దిగుమతులు డిసెంబర్ 2017 వరకు

పేజీ 14

బ్లూ స్విమ్మింగ్ పీతలు పోర్చునస్ పెలాగికస్‌పై గిట్టుబాటు అయ్యే స్థిరమైన ప్రణాళిక

పేజీ 20

'సుచిత్వ సాగరం' ప్రాజెక్ట్ సముద్రం నుంచి ప్లాస్టిక్ తొలగింపు

ISSN 0245-7059

www.mpeda.gov.in

# విషయసూచిక


వాల్యూమ్ 1, నెం. 2, ఫిబ్రవరి 2018


**03**
డిసెంబర్ 2017 నుంచి యుఎస్ ష్రింప్ దిగుమతులు

**05**
కొచ్చిలో నిర్వహించిన "సఫారీ 2" ప్రదర్శనకు అద్భుతమైన స్పందన



**14**
బ్లూ స్విమ్మింగ్ పీతలు పోర్చునస్ పెలాగికస్‌పై గిట్టుబాటు అయ్యే స్థిరమైన ప్రణాళిక



**18**
సముద్ర పరిరక్షణపై కమ్యూనిటీ చర్చల నిర్వహణ



**20**
'సుచిత్వ సాగరం' సముద్రంలో ప్లాస్టిక్ తొలగించేందుకు చేపట్టిన ప్రాజెక్టు

**23**
ఎగుమతులు పెంపొందించడానికి భువనేశ్వర్ లోని ఎం.పి.ఇ.డి.ఎ. నాణ్యతా ప్రమాణాల పరిశోధనా కేంద్రాన్ని అప్ గ్రేడ్ చేయడం జరిగింది



**26**
బోటులో సష్మి గ్రేడ్ ట్యూనా చేపల నిర్వహణలో ప్రత్యేక శిక్షణ


**27**
ఎం.పి.ఇ.డి.ఎ. అక్వాకల్చర్ సాగురంగంలో ఎగుమతుల విభాగంలో జీసీఎస్ ఆధారిత డేటాబేస్ పై శిక్షణ ప్రారంభించింది



**29**
'అక్వారంగంలో పర్యావరణహిత స్థిరమైన అభివృద్ధి మరియు అవకాశాల'పై శిక్షణా కార్యక్రమం



**39**
ఒడిషా రైతులను తిలపియా (Tilapia) చేపల సాగు ఆకర్షిస్తోంది

కవర్ ఫోటో : గోస్ గ్రామంలోని బీచ్ వద్ద చేపలవేటపై తీసిన చిత్రం
ఫోటో : రాజేష్ బాస్కరస్

ఈ పత్రికలోని పబ్లిష్ అయిన వార్తల్లోని అంశాలు, వాటి సారాంశం పూర్తిగా రచయతుల అభిప్రాయాలు మాత్రమే. ఇందులో ఎం.పి.ఇ.డి.ఎ. అభిప్రాయాలు ఎంతమాత్రం కాదు.ఇందులో సమాచారం విషయంలో పూర్తి హక్కులు మరియూ మార్పులు, చేర్పులకు సంబంధించి రచయతలకు మారియు ఎం.పి.ఇ.డి.ఎ. ఎడిటోరియల్ బోర్డుకు ఉంటాయి

# ఎం.పి.ఇ.డి.ఎ.

హార్తాలేఖ

సంపుటి 1/సంచిక 2/ఫిబ్రవరి 2018



## ఎడిటోరియల్ బోర్డు

**శ్రీ టి. డోలా శంకర్ ఐ.ఓ.ఎఫ్.ఎస్**
డైరెక్టర్ (M)

**శ్రీ బి. శ్రీకుమార్**
సెక్రటరి

**శ్రీమతి ఆశా సి.పరమేశ్వరస్**
జాయింట్ డైరెక్టర్ (QC)

**శ్రీ పి.అనిల్ కుమార్**
జాయింట్ డైరెక్టర్ (AQUA)

**శ్రీ కె.వి.ప్రేమ్ దేప్**
డిప్యూటీ డైరెక్టర్ (MP)

**డాక్టర్ టి.ఆర్.గిబిస్ కుమార్**
డిప్యూటీ డైరెక్టర్ ((DEV AND A&I i/c)

ఎడిటర్
**డాక్టర్ ఎమ్.కె.రాంమోహన్**
జాయింట్ డైరెక్టర్ (M)

అసిస్టెంట్ ఎడిటర్
**శ్రీమతి కె.ఎమ్.దివ్య మోహనం**
సీనియర్ క్లర్క్

ఎడిటోరియల్ సపోర్ట్
**బి వరల్డ్ కార్పొరేట్ సొల్యూషన్స్ ప్రైవెట్ లిమిటెడ్**
166, జవహార్ నగర్, కడవంత్ర,
కొచ్చి, కేరళం. ఇండియా 682 020
ఫోన్: 0484 2206666, 2205544
www.bworld.in, life@bworld.in

లేఅవుట్
**రాబి అంబడీ**






**www.mpeda.gov.in**
**support@mpeda.gov.in**

ప్రింటెడ్ అండ్ పబ్లిషడ్
శ్రీ బి. శ్రీకుమార్
ది మెరైన్ ప్రోడక్ట్స్ ఎక్స్ పోర్ట్ డెవలప్ మెంట్ అథారిటి
(కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ
శాఖ భారతప్రభుత్వం వారిచే)
ఎం.పి.ఇ.డి.ఎ. హౌస్, పనంపిల్లై ఎవెన్యూ
కొచ్చి - 682 036, టెలిఫోన్: +91 484 2311979

పబ్లిషడ్
ఎం.పి.ఇ.డి.ఎ. హౌస్
పనంపిల్లై ఎవెన్యూ
కొచ్చి - 682 036

ముద్రణ
ప్రింట్ ఎక్స్ ప్రెస్
44/1469A, అశోకారోడ్
కాలూర్, కొచ్చి - 682 017


## మీ కోసం



**డాక్టర్ ఎ.జయతిలక్ ఐ.ఎ.ఎస్**
**ఛైర్మన్**

మిత్రులారా,

19 ఫిబ్రవరి 2018న భువనేశ్వర్ లో ఎం.పి.ఇ.డి.ఎ. ఆధ్వర్యంలో నాణ్యత, ప్రమాణాల పరిశోధనా కేంద్రాన్ని ప్రారంభించామని చెప్పడానికి చాలా ఆనందంగా ఉంది. అధునాత సదుపాయాలతో ఏర్పాటుచేసిన ఈ కేంద్రంలో చేపల మరియు అనుబంధ ఉత్పత్తుల్లో క్లోరో ఎంఫినకిల్ మరియు నైట్రోఫ్యూరస్ మెటాబాలిటిక్స్ కరు సంబంధించి పరీక్షలు చేయబడతాయి. నేషనల్ అక్రిడేషస్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కలిబ్రేషస్ లేబరేటరీస్ (NABL)నుంచి గుర్తింపు సాధించింది. అలాగే ఎక్స్ పోర్ట్ ఇన్ స్పెక్షస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (EIC) అనుమతించింది. ఈ ల్యాబరేటరీలో మార్కెట్ ఉన్న ప్రైవేటు కంపెనీల కంటూ తక్కువ ధరకు పరీక్షలు చేసి రిపోర్ట్ ఇస్తుంది.

విశాఖపట్నంలో జరిగిన ప్రభుత్వం బాగస్వామ్య ఒప్పంద సదస్సు 2018 సందర్భంగా కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి గౌరవనీయులైన శ్రీ సురేష్ ప్రభు మరియు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ. ఎస్. చంద్రబాబునాయుడిగా చేతుల మీదుగా  ఫ్రింప్ రైతులకు ఎం.పి.ఇ.డి.ఎ. నమోదు కార్డులు జారీ చేసే ప్రక్రియ ప్రారంభించడం జరిగింది. ఈ ఎం.పి.ఇ.డి.ఎ. నమోదు కార్డుల్లో రైతులకు ప్రత్యేకంగా ఓ యూనిక్ గుర్తింపు నెంబర్ ఇవ్వడం జరుగుతుంది. దీంతో పాటు అత్యసవర సమయాల్లో స్పందించడానికి కూడా వీలైన నెంబర్ తో పాటు ఇందులో గుర్తింపు పొందిన రైతులకు సంబంధించిన ప్రాథమిక సమాచారం ఉంటుంది. సముద్రఆహార ఉత్పత్తుల విషయంలో ఇది అత్యంత సమర్ధవంతంగా సేవలు అందించడానికి ఎం.పి.ఇ.డి.ఎ. తీసుకొచ్చిన వినూత్న విధానం. ఇందులో భాగంగా దేశంలోని ఆక్వా రంగంలోని ఎగుమతుల విషయంలో రైతులకు తలెత్తుతున్న ఇబ్బందులను అధిగమించడంతో పాటు.. ఎగుమతిదారుల తమ వినియోగదారుల్లో నమ్మకం కల్పించేందుకు ఈ విధానం ఎంతో దోహదపడుతుంది.

ఆక్వా పరిశ్రమ ప్రతి ఏటా గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. 2017లో మొత్తం 83.6 మెట్రిక్ టన్నులు నమోదు అయిందని గ్లోబ్ ఫిష్ నివేదికలు చెబుతున్నాయి. అదే సమయంలో 2017లో సముద్ర చేపల ఉత్పత్తి 90.4 మెట్రిక్ టన్నులతో నిలకడగా ఉన్నట్టు నివేదిక చెబుతోంది. సముద్ర చేపల ఉత్పత్తులు ఎక్కువగా ఫీడ్ ఉత్పత్తుల కోసం వినియోగిస్తున్నారు. దీంతో పోల్చితే ఆక్వా ఉత్పత్తులు చెప్పుకోదగ్గస్థాయిలో మనుషుల ఆహారం కోసం ఎక్కువగా వినియోగిస్తున్నట్టు నివేదికలు తెలిపాయి. సముద్ర ఉత్పత్తుల ఎగుమతుల్లో భారతదేశానికి మెరుగైన ర్యాంకు ఉంది. ప్రస్తుతం ప్రపంచంలో సీఫుడ్ ఎగుమతి చేస్తున్న దేశాల్లో నాలుగో స్థానంలో ఉంది. అదే సమయంలో ఫ్రింప్ ఎగుమతిదారుల ద్వారా ఆదాయం కూడా గణనీయంగా పెరుగుతుంది.

ఆఏడాది రొయ్యల ఉత్పత్తిదారుల నుంచి ఉత్పతి గణనీయంగా పెరిగినట్టు మార్కెట్ నివేదికలు చెబుతున్నాయి. డిమాండ్, ధరలు అధికంగా ఉండడంతో ఉత్పత్తి పెరిగినట్టు తెలుస్తుంది. సరిగ్గా ఈ సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే మరింత మెరుగైన ఫలితాలు వస్తాయి. తమ ఉత్పత్తులను నేరుగా పంపకుండా అదనపు విలువ లబించేలా సదుపాయాలను ఉపయోగించుకోవాలి.

ఇటీవల, ఎం.పి.ఇ.డి.ఎ. మీకో సదుపాయం అందుబాటులోకి తీసుకోచ్చింది. ఆస్ లైస్ పోర్టల్ "ఫిష్ ఎక్స్ఛేంజ్" రైతులు ఇందులో నమోదు చేసుకుని రిజిస్టర్డ్ ఎగుమతిదారులకు విక్రయించడానికి ముందు తమ ఉత్పత్తులను ఇందులో ప్రదర్శించుకోవచ్చు. తద్వారా దళారులు బెడద తప్పుతుంది. ఇది అటు రైతులకు, ఇటు ఎగుమతిదారులకు ఆర్థికంగా లబ్ధి చేకూతుంది. రైతులకు ఎం.పి.ఇ.డి.ఎ. ఫీల్డ్ సిబ్బందితో పాటు NaCSA కోఆర్డినేటర్స్ సాయం అందిస్తారు. రైతులు "ఫిష్ ఎక్స్ఛేంజ్" పోర్టల్ లో రిజిస్టర్ అయ్యేందుకు సాయపడతారు.మీకు మార్గదర్శనం చేస్తారు. రైతులకు, ఎగుమతిదారులకు మా సూచన ఒక్కటే.. మీరు ఈ ఉచితంగా అందిస్తున ఫిష్ క్చేంజ్ ట్రేడ్  సేవలను సమర్థవంతంగా వినియోగించుకోండి.

ధన్యవాదాలు.

# డిసెంబర్ 2017 నుంచి అమెరికా రొయ్యల దిగుమతులు

డిసెంబర్ 2017లో, 59,782 ఎంటీల రొయ్యలు అమెరికాకు దిగుమతి అయ్యాయి. 2016 డిసెంబర్ కంటే 10.7 శాతం ఎక్కువ. 2017 డిసెంబర్ సాధ్యమైనంత ఎక్కువ రొయ్యల ఉత్పత్తులు భారత్ కు ఎగుమతి అయ్యాయి. 2016 లో 14,315 ఎంటీలు ఎగుమతి అయితే. డిసెంబర్ 2017లో 18, 980 హెట్రిక్ టన్నులు పంపాం. 2017 కేలండర్ సంవత్సరానికి, అమెరికా 6,64,119 MT రొయ్యలు దిగుమతి చేసుకుంది. అంతకుముందు ఏడాది డిసెంబర్ 2016లో 6,03,542 మెట్రిక్ టన్నుల మాత్రమే దిగుమతి చేసుకుంది. అంటే 10.04శాతం పెరిగింది. 2017 ఒక్క భారత్ నుంచే 2,13,963 MT, ఉండగా. 2016లో కేవలం 1,53,956 MT మాత్రమే.

**డిసెంబర్ 2017 లోఅమెరికాకు రొయ్యల ఉత్పత్తుల వివరాలు మెట్రిక్ టన్నుల్లో**

| దేశం పేరు | డిసెంబర్-16 | డిసెంబర్-17 | జనవరి-డిసెంబర్ 2016 | జనవరి-డిసెంబర్ 2017 |
|---|---|---|---|---|
| అర్జెంటీనా | 860 | 1,334 | 7,732 | 12,534 |
| ఆస్ట్రేలియా | 12 | 33 | 31 | 103 |
| బంగ్లాదేశ్ | 516 | 105 | 4,102 | 1,294 |
| బెల్జియం | 65 | 0 | 212 | 102 |
| బ్రెజిల్ | 0 | 0 | 8 | 0 |
| బ్రునై | 0 | 0 | 26 | 1 |
| బర్మా | 17 | 4 | 174 | 299 |
| కెనడా | 84 | 96 | 3,922 | 1,802 |
| చీలి | 9 | 28 | 120 | 101 |
| చైనా | 3,894 | 4,011 | 34,783 | 46,009 |
| చైనా - హాంకాంగ్ | 1 | 6 | 55 | 69 |
| కొలంబియ | 0 | 3 | 44 | 87 |
| కోస్టారికా | 4 | 2 | 71 | 75 |
| సైప్రస్ | 0 | 0 | 19 | 0 |
| డెన్మార్క్ | 1 | 3 | 83 | 45 |
| ఈక్వెడార్ | 4,965 | 5,169 | 73,128 | 71,787 |
| ఎల్ సాల్వెడార్ | 2 | 6 | 25 | 31 |
| ఘనా | 0 | 0 | 0 | 9 |
| గ్రీన్ లాండ్ | 0 | 0 | 2 | 21 |
| గాంట్వేలేమా | 366 | 140 | 2,874 | 2,818 |
| గైయానా | 767 | 728 | 8,394 | 9,289 |
| హైతీ | 0 | 0 | 0 | 0 |
| హోండరస్ | 654 | 969 | 3,647 | 5,649 |
| ఐలాండ్ | 0 | 0 | 0 | 35 |
| **ఇండియా** | **14,315** | **18,980** | **1,53,956** | **2,13,963** |
| ఇండోనేషియా | 9,212 | 10,815 | 1,17,108 | 1,18,033 |
| ఇటలీ | 0 | 0 | 0 | 16 |

| | | | | |
|---|---|---|---|---|
| ఐవరీ కోస్ట్ | 0 | 0 | 0 | 0 |
| జమైకా | 0 | 0 | 0 | 0 |
| జపాన్ | 1 | 1 | 2 | 3 |
| మడగాస్కర్ | 0 | 0 | 28 | 0 |
| మలేసియా | 28 | 1 | 260 | 254 |
| మెక్సికో | 2,188 | 3,960 | 25,326 | 28,539 |
| మొరాకో | 0 | 0 | 1 | 0 |
| నెథర్లాండ్ | 0 | 1 | 0 | 14 |
| న్యూ క్యాలిడోనియా | 0 | 0 | 24 | 18 |
| న్యూజిలాండ్ | 0 | 0 | 16 | 0 |
| నికారుగ్వా | 383 | 388 | 2,497 | 1,837 |
| నైజీరియా | 24 | 0 | 124 | 129 |
| నార్వే | 0 | 0 | 16 | 19 |
| ఒమన్ | 0 | 0 | 0 | 3 |
| పాకిస్తాన్ | 35 | 11 | 261 | 229 |
| పనామా | 413 | 225 | 3,066 | 2,623 |
| పేరు | 727 | 815 | 9,511 | 9,950 |
| ఫిలిప్పీన్స్ | 271 | 337 | 2,158 | 2,560 |
| పోర్చుగల్ | 0 | 4 | 26 | 19 |
| రష్యన్ ఫెడరేషన్ | 0 | 0 | 1 | 0 |
| సౌది అరేబియా | 70 | 0 | 1,030 | 0 |
| సెనెగల్ | 0 | 0 | 28 | 11 |
| సింగపూర్ | 0 | 0 | 1 | 1 |
| సౌత్ కొరియా | 19 | 12 | 121 | 97 |
| స్పెయిన్ | 0 | 1 | 69 | 82 |
| శ్రీలంక | 27 | 3 | 171 | 168 |
| సుర్నేమ్ | 47 | 19 | 474 | 379 |
| స్వీడన్ | 0 | 0 | 0 | 6 |
| తైవాన్ | 14 | 6 | 130 | 172 |
| థాయ్ లాండ్ | 8,822 | 6,656 | 81,152 | 74,552 |
| యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ | 14 | 75 | 233 | 383 |
| యునైటెడ్ కింగ్ డమ్ | 0 | 0 | 0 | 0 |
| వెనుజులా | 266 | 169 | 2,903 | 2,076 |
| వియత్నాం | 4,929 | 4,666 | 63,397 | 55,823 |
| **మొత్తం** | **54,022** | **59,782** | **6,03,542** | **6,64,119** |

*సమాచారం: NOAA ఫిషరీస్,ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజి*

# కొచ్చిలో నిర్వహించిన సఫారీ 2 ప్రదర్శనకు అద్భుతమైన స్పందన



Dr. త్రిలోచస్ మహాపాత్ర, DG, ICAR తో పాటు Dr. J. K. జెనా, DDG (ఫిషరీస్), ICAR మరియు Dr. A. గోపాలక్రిష్షస్,డైరెక్టర్, సి.ఎం. ఎఫ్.ఆర్.ఐ. సఫారీ 2 ప్రదర్శనకు వచ్చారు.

**నెట్ ఫిష్** తో పాటు ఎం.పి.ఇ.డి.ఎ. రీజనల్ డివిజస్, కొచ్చి కలిసి సంయుక్తంగా ఈ ప్రదర్శన ఏర్పాటు చేశాయి. "సోషిటల్" రెండో అంతర్జాతీయ సంపోజియం ఇందులో కూడా మరో అంతర్భాగంగా ఉంది. అప్లికేషస్ ఇస్ ఫిషరీస్ అండ్ ఆక్వాకల్చర్ యూజింగ్ రిమోట్ సెన్సింగ్ ఇమేజరీ (సఫారీ)' ని జనవరి 1517 మధ్య కొచ్చిలో సి.ఎం. ఎఫ్.ఆర్.ఐ. నిర్వహించింది. ఇందులో ఓ స్టాల్ లో సముద్ర చేపల ఉత్పత్తులకు సంబంధించిన సమాచారం, చేపల భద్రపరచడం, నిర్వహణ, ఆక్వా చెరువుల నిర్వహణకు చెందిన సమస్త సమాచారం సందర్శకుల కోసం అక్కడ ఉంచబడింది. ప్రజల నుంచి ప్రదర్శనకు అద్భుతమైన స్పందన వచ్చింది.



సాధారణ పౌరులు సఫారీ 2 ప్రదర్శనలోని ఎం.పి.ఇ.డి.ఎ./ నెట్‌ఫిష్ స్టాల్ వద్ద ఉన్న పోస్టర్లు, బ్రోచర్లు పరిశీలించారు.

## ఆల్బర్టియస్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషస్ ఎక్స్ పో 2018

**2018,** జనవరి **4-6** మధ్య ఎర్నాకులంలోని సెయింట్ ఆల్బర్ట్స్ కాలేజీ క్యాంపస్ లో ఆల్ బర్టియస్ ఇంటర్నేషనల్ ఎడ్యుకేషన ఎక్స్ పో నిర్వహించింది. ఇందులో భాగంగా నెట్‌ఫిష్ తో పాటు ఎం.పి.ఇ.డి.ఎ. రీజనల్ డివిజస్, కొచ్చి సంయుక్తంగా స్టాల్ పెట్టడం జరిగింది.

సముద్ర ఆహార ఉత్పత్తుల ప్రమోషస్ తో పాటు ఎం.పి.ఇ.డి.ఎ. మరియు నెట్‌ఫిష్ కార్యకలాపాల కోసం ఈ ప్రదర్శన ఎంతో ఉపయెగపడింది. ఈ ప్రదర్శనలో విభిన్న రూపాల్లో అవగాహన కల్పించేవిధంగా నెట్‌ఫిష్ పోస్టర్లు ప్రదర్శించడం జరిగింది. ముఖ్యంగా చేపలను పరిశుభ్రమైన పద్ధతుల్లో జాగ్రత్త పరచడం, నిర్వహించడంపై అవగాహన కల్పిచడం జరిగింది.ఆక్వా సాగులో జాగ్రత్తలు, చేపల్లో ఉండే న్యూట్రిషస్ విలువలను, చేపల ఉత్పత్తి, భద్రపరచడంతో పాటు. తీసుకుంటున్న జాగ్రత్తలపై వివరిస్తూ సిద్ధం చేసిన కరపత్రాలు, బ్రోచర్లు పంచడం జరిగింది. చేపల రైతులకు కావాల్సిన సమాచారం కూడా ఇవ్వడం జరిగింది.

ప్రదర్శన జరిగిన కాలేజీతో పాటు. చుట్టుపక్కల ఉండే కళాశాలల నుంచి పెద్ద ఎ త్తున విద్యార్థులు వచ్చారు. స్టాల్ సందర్శించి కావాల్సిన సమాచారం తీసుకున్నారు. అంతేకాదు సంస్థ యొక్క కార్యకలాపాల గురించి చాలామంది విద్యార్థులు తెలుసుకునేందుకు ఆసక్తి కనపరిచారు.



ఇది ఆల్బర్టియస్ ఎక్స్ పో వద్ద నెట్‌ఫిష్- .పి.ఇ.డి.ఎ. స్టాల్ సమాచారం

# కరావళి ఉత్సవ్ 2017 లో నెట్‌ఫిష్
## కార్వార్ జిల్లా



ప్రదర్శనలో ఉంచిన చేపల ఆహార అనుభంధ ఉత్పత్తులు

కరావళి ఉత్సవ్ కు మూడు దశాబ్ధాల చరిత్ర ఉంది.దీనిని కర్నాటకలోని కార్వార్ జిల్లా ప్రభుత్వ పరిపాలనా విభాగం ప్రతిఏటా నిర్వహిస్తుంది. కరవళి అంటే కన్నడలో సముద్రతీరం అని అర్ధం. కరవళి ఉత్సవ్ 2017 ని డిసెంబర్ 8-10, 2017 మధ్య నిర్వహించారు. కార్వాస్ జిల్లా కేంద్రంలోని రవీంద్రనాథ్ ఠాగూర్ బీచ్ లో ఏర్పాటు చేశారు.

నెట్‌ఫిష్ ద్వారా శిక్షణ పొందిన గులాబి స్వసహాయ సంఘ్ ను బాగస్వామ్యం చేస్తూ స్టాల్ ఏర్పాటు చేయడం జరిగింది. ఇది మహిళా స్వాయం సహాయక గ్రూపు ఇది. స్కాడ్‌వెస్ ఎన్జీవో సంస్థ కూడా భాగంగా ఉంది. ఈ గ్రూప్ చేపల ఆహార ఉత్పత్తులకు సంబంధించిన వ్యాపారం చేస్తుంది. ఉండుచేపల సహా పలు ఉత్పత్తులు తక్కువమోతాదులో విక్రయిస్తుంది. ఈ సభ్యులంతా కూడా స్కాడ్‌వెస్ ఎన్జీవో ఫీల్డ్ సిబ్బంది పర్యవేక్షణలో కార్యకలాపాలు నిర్వహిస్తారు. చేపల ఉత్పత్తులకు అదనపు విలువనిచ్చే ఉత్పత్తులు తయారుచేస్తారు. నెట్‌ఫిష్ మరియు స్కాడ్‌వెస్ లోగోలపై ముద్రించి ఆహార ఉత్పత్తులకు ఉపయోగించే గ్రేడ్ ప్లాస్టిక్ ప్యాకేజింగ్ చేస్తుంటారు.

నెట్‌ఫిష్ స్టాల్ లో రొయ్యలు, చేపలు, మకెరల్ పచ్చడిపొడితో పాటు ఎండబెట్టిన షార్క్ చేపలను అక్కడ అమ్మకం కోసం ప్రత్యేకంగా ప్రదర్శనలో ఉంచారు. ఉత్సవ్ కు వచ్చిన సందర్శకుల నుంచి మంచి స్పందన వచ్చింది. ప్రదర్శనకు ఉంచిన చేపల ఉత్పత్తుల పట్ల మంచి ఆసక్తి కనబరిచారు. మూడురోజుల ప్రదర్శనలో చెప్పుకోదగ్గ స్థాయిలో మంచి ఆదాయం కూడా వచ్చింది. చాలామంది సందర్శకులు ఉత్సవ్ తర్వాత కూడా శాశ్వతంగా విక్రయకేంద్రం ఉంచాలని కోరారు. తమ ఈ ఉత్పత్తులు తరచుగా కొనుగోలు చేయడానికి అనువుగా ఉంటుందని అబిప్రాయపడ్డారు.

నెట్‌ఫిష్ మరియు స్కాడ్‌వెస్ సంస్థలు సంయుక్తంగా చేపట్టిన కార్యకలాపాలు, విధులను తెలియజేసేలా కరపత్రాలు, బ్రోచర్స్ పంచడం జరిగింది. చేపలు అనుబంధ ఉత్నత్తుల భద్రపరిచేందుకు తీసుకోవాల్సి చర్యలు, వ్యాపార నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించేలా అవసరమైన వారికి సమగ్ర సమాచారం ఇవ్వడం జరిగింది.




కరవళి ఉత్సవ్ లో ప్రజల నుంచి నెట్‌ఫిష్ స్టాల్ వద్ద ప్రజల నుచి స్పందన

నెట్‌ఫిష్ కు చెందదిన డాక్యుమెంటరీలు, యానిమేషస్ చిత్రాలు ప్రదర్శించడం జరిగింది. ఇవి ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. మహిళా స్వయం సహాయక బ్రుందాలు తమకు కరావళి ఉత్సవంలో బాగస్వామ్యం చేసినందుకు నెట్‌ఫిష్ మరియు స్కాడ్‌వెస్ కు ధన్యవాదాలు తెలిపారు. ఇది వారిని ఉత్పత్తిని మరింత ప్రోత్సహించేందుకు ఉపయోగపడింది.

# 2018 జనవరిలో భారతదేశంలోని ఎంపిక చేయబడిన హార్బర్లు.. సముద్రచేపల ఉత్పత్తి

హనమంతరావు, వి.వి.అఫ్సల్. ఎస్.జె.నీతు మరియు జాయ్స్ వి.థామస్
నెట్‌ఫిష్-ఎం.పి.ఇ.డి.ఎ.

భారతదేశంలోని తూర్పు, పశ్చిమతీర ప్రాంతాల్లోని అన్ని ప్రముఖహార్బర్లలో చేపలతో సహా తీరానికి వచ్చే సమయం, ఇతర వివరాలు ఎం.పి.ఇ.డి.ఎ. సర్టిఫికేషన్ లో భాగంగా నెట్‌ఫిష్ నమోదు చేస్తుంది. భారత సముద్ర తీరంలోని మొత్తం 46 మేజర్ పోర్టుల పరిధిలో చేపల ఉత్పత్తికి సంబంధించి సమస్త సమాచారాన్ని నెట్‌ఫిష్ పర్యవేక్షిస్తుంది. బోట్ల రాకపోకలు, చేపల ఉత్పత్తి వివరాలు తీసుకుంటుంది. ఎంఎస్ ఆఫీస్ ఎక్సెల్ షీట్ లో ఏయే చేపల రకాలు లబించాయి. రాష్ట్రాల వారీగా, హార్బర్ల వారీగా, ప్రాంతాల వారీగా వివరాలు నమోదుచేస్తారు. దీని ఆధారంగా జనవరి 2018లో ప్రధాన పోర్టుల్లో చేపల ఉత్పత్తి వివరాలు ఇలా ఉన్నాయి.

పట్టిక 1. హార్బర్ల జాబితా మరియు చేపల కేంద్రాల నుంచి సేకరించిన సమాచారం

| క్రమసంఖ్య | రాష్ట్రం | ఫిషింగ్ హార్బర్ |
|---|---|---|
| 1 | కేరళ | బేపోర్ |
| 2 | | పుతియప్ప |
| 3 | | తొప్పుంపడి |
| 4 | | మునంబమ్ |
| 5 | | శక్తికులంగార |
| 6 | | తొట్టపల్లి |
| 7 | | కాయంకులం |
| 8 | | వింజాం |
| 9 | కర్నాటక | మంగళూరు |
| 10 | | మాల్పే |
| 11 | | గంగోలి |
| 12 | | తాద్రి |
| 13 | | కర్వార్ |
| 14 | మహారాష్ట్ర | హార్నె |
| 15 | | న్యూ ఫెర్రీ వార్ఫ్ |
| 16 | | రత్నగిరి (మిర్కార్ వాడ) |
| 17 | | సెసన్ డాక్ |
| 18 | గుజరాత్ | వీరావల్ |
| 19 | | పోరుబందర్ |
| 20 | | మాంగ్రోల్ |
| 21 | పశ్చిమబెంగాల్ | దిగా ( సంకార్ పూర్) |
| 22 | | దేశప్రాణ్ |
| 23 | | నామ్ ఖానా |
| 24 | | సుల్తాన్ పూర్ |
| 25 | | కక్ద్వీప్ |
| 26 | | రాయ్ డిగి |
| 27 | ఒడిషా | పారాదీప్ |
| 28 | | బలరాంగాడి |
| 29 | | బహబాల్ పూర్ |
| 30 | | ధమారా |
| 31 | ఆంధ్రప్రదేశ్ | కాకినాడ |
| 32 | | మచిలీపట్నం |
| 33 | | నిజాంపట్నం |
| 34 | | విశాఖపట్నం |
| 35 | తమిళనాడు | చెన్నై |
| 36 | | పరియార్ |
| 37 | | నాగపట్టణం |
| 38 | | ట్యూటికోర్న్ |
| 39 | | కడలూర్ |
| 40 | | మండపమ్ |
| 41 | | కోల్ చల్ |
| 42 | | పాండిచ్చేరి |
| 43 | | కరైకల్ |
| 44 | | చిన్నమోటం |
| 45 | గోవా | కట్ బోనా |
| 46 | | మాలిమ్ |


## ఫోకస్ ఏరియా

### చేపల ఉత్పత్తి ఆధారంగా అంచనాలు


జనవరి **2018**లో మొత్తం **46** హార్బర్ల నుంచి **86**వేల **568.64** మెట్రిక్ టన్నుల సముద్ర చేపలను సేకరించినట్టు నమోదు అయింది. ఇందులో **37443.01** టన్నులు **(43%)** పేలజిక్ ఫిన్ ఫిష్, **27540.88** టన్నుల **(32%)** డిమెర్సల్ ఫిన్ ఫిష్, **13732.36** టన్నుల **(16%)** మాల్యుస్కాన్ మరియు **7852.39** టన్నుల **(9%)** క్రస్టేసియన్ రకాల చేపలు లభించాయి. **(Fig 1)**.

ఈ నెలలో **109** రకాల చేపల ఉత్పత్తులు నమోదుఅయ్యాయి. పట్టిక ప్రకారం మొదటి ఐదుస్థానాల్లో రిబ్బన్ ఫిష్, ఇండియన్ మెకరల్, స్క్విడ్, జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ మరియు ఇండియన్ సరడైన్ ( చిత్రం-2) ఈ అయిదు కలిపి మొత్తం చేపల ఉత్పత్తిలో **40**శాతం వాటా ఉంది. **7526.59** టన్నులతో రిబ్బన్ ఫిష్ అగ్రస్థానంలో నిలిచింది. (మొత్తం సముద్రచేపల ఉత్పత్తిలో **9**శాతం) పైన చెప్పిన ఐదు రకాల చేపల్లో ఇది ముందువరుసలో ఉంది. పైన చెప్పిన ఐదు రకాల సముద్ర చేపల ఉత్పత్తుల్లో అత్యధికంగా కటిల్ ఫిష్, డస్కీ ఫిన్డ్ బుల్స్ రకం చేపలు ఉన్నాయి. వరుసగా ఇవి **5062.95**, **4995.13** టన్నుల రికార్డు అయ్యాయి. వైట్ స్నిప్పర్ రకం అతితక్కువగా **(0.30** టన్నులు**)** దొరికింది.

పట్టిక **2**లో కేటగిరీల వారీగా జనవరి **2018**లో లభించిన చేపల వివరాలు ఉన్నాయి. పెలాజిక్ ఫిన్ ఫిష్ విభాగంలో రిబ్బన్ ఫిన్ అత్యధికంగా లభించినట్టు రికార్డుల్లో నమోదో అయింది. తర్వాత స్థానంలో ఇండియన్ మెకరిల్ మరియు ఇండియన్ ఆయిల్ సారడైన్ ఉన్నాయి. డిమెర్సల్ ఫిన్ ఫిష్ విభాగంలో బుల్స్ ఐస్, జపనీస్ థ్రెడ్ ఫిన్, బ్రీమ్స్ మరియు క్రోకర్స్ అగ్రస్థానంలో ఉన్నాయి. స్క్విడ్, కటిల్ ఫిష్, ఆక్టోపస్ లు మల్యుస్కాన్ స్టాక్ విభాగంలో **64**శాతం ఆక్మించాయి ఆక్రమించాయి. మిగిలిన 36 శాతంలో క్రస్టేసన్స్, రొయ్యలు ఉన్నాయి. కారిక్కడి రొయ్యలు అత్యధికశాతం **(20170.92** టన్నులు**)** గా నమోదయ్యాయి.




*చిత్రం 1. విభాగాల వారీగా జనవరి 2018 లో చేపల రాక*




*చిత్రం 2. జనవరి 2018 లో అత్యధికంగా దొరికి చేపల ఉత్పుతులు*


**టేబుల్ 2: జనవరి 2018లో ఆయా విభాగాల వారీగా లభించిన చేపల ఉత్పత్తుల వివరాలు**

| చేపల రకం | టన్నుల్లో | మొత్తం చేపల్లో వాటా |
|---|---|---|
| పేలాజిక్ ఫిన్ ఫిష్ | | |
| రిబ్బన్ ఫిష్ | 7526.59 | 8.69 |
| ఇండియన్ మకరెల్ | 7302.18 | 8.44 |
| ఇండియన్ ఆయిల్ సర్డైన్ | 5865.53 | 6.78 |
| ట్యూనా | 4209.77 | 4.86 |
| సీర్ ఫిష్ | 2346.04 | 2.71 |
| ఆంకోవిస్ | 2164.94 | 2.50 |
| స్కాడ్స్ | 1318.90 | 1.52 |
| హార్స్ మెకరల్ | 1254.94 | 1.45 |
| డాల్ఫిన్ ఫిష్ | 1154.39 | 1.33 |
| బారక్యుడా | 896.06 | 1.04 |
| ట్రావెల్లీస్ | 620.34 | 0.72 |
| లెస్సర్ సార్డైన్ | 606.88 | 0.70 |
| బాంబే డక్ | 558.64 | 0.65 |
| హెరింగ్ | 245.72 | 0.28 |
| క్వీన్ ఫిషెస్ | 207.51 | 0.24 |
| లెదర్ జాకెట్ | 190.31 | 0.22 |
| ముల్లెట్ | 140.88 | 0.16 |
| ఇండియన్ థ్రెడ్ ఫిషెస్ | 138.80 | 0.16 |
| ఇండియన్ ఇలిషా | 104.55 | 0.12 |
| కోబియా | 97.10 | 0.11 |

| | | |
|---|---|---|
| మార్లిన్స్ | 85.43 | 0.10 |
| నీడిల్ ఫిష్ | 83.30 | 0.10 |
| ఓరియంటల్ బొనిటో | 69.40 | 0.08 |
| హిల్సా | 66.94 | 0.08 |
| ఫ్లాట్ నీడిల్ ఫిష్ | 55.96 | 0.06 |
| ఇండియన్ సాల్మోన్ | 46.09 | 0.05 |
| సెయిల్ ఫిష్ | 39.60 | 0.05 |
| సీ బాస్ | 29.00 | 0.03 |
| సిల్వర్ సిల్లాగో | 9.65 | 0.01 |
| రెయిన్ బో రన్నర | 7.09 | 0.01 |
| మిల్క్ ఫిష్ | 0.50 | 0.00 |
| మొత్తం పెలాజిక్ | 37443.01 | 43.25 |
| డిమెర్సల్ ఫిష్ | | |
| బుల్స్ ఐ | 6908.33 | 7.98 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 6379.54 | 7.37 |
| క్రోకర్స్ | 3460.80 | 4.00 |
| సోల్ ఫిస్ | 2665.51 | 3.08 |
| లిజర్డ్ ఫిష్ | 2122.48 | 2.45 |
| క్యాట్ ఫిష్ | 1690.78 | 1.95 |
| రీఫ్ కాడ్ | 1559.38 | 1.80 |
| స్నాపర్ | 1073.13 | 1.24 |
| పాంఫ్రెట్ | 682.98 | 0.79 |
| మూన్ ఫిష్ | 270.30 | 0.31 |
| పోనీ ఫిష్ | 218.28 | 0.25 |
| ఏల్ | 150.98 | 0.17 |
| ఘోట్ ఫిష్ | 146.02 | 0.17 |
| రేస్ | 100.87 | 0.12 |
| టైగర్ పర్చ్ | 22.24 | 0.03 |
| ఎంపరర్ బ్రీమ్ | 20.72 | 0.02 |
| గ్లాసీ పర్ ప్లెట్ | 15.73 | 0.02 |
| ఇండియన్ హాలిబట్ | 14.54 | 0.02 |
| ఘోల్ | 14.41 | 0.02 |
| ప్యారెట్ ఫిష్ | 7.00 | 0.01 |
| విప్ ఫిన్ సిల్వర్ బిడ్డీ | 6.85 | 0.01 |
| బిట్ ఫిష్ | 3.41 | 0.00 |
| బ్లాక్ టిప్ షార్క్ | 3.10 | 0.00 |
| పైల్ఫిష్ | 2.00 | 0.00 |
| యల్లో ఫిన్ సీ బ్రీమ్ | 1.55 | 0.00 |
| మొత్తం | 27540.88 | 31.81 |
| షెల్ ఫిష్ | | |
| క్రస్టాసీన్ | | |
| పినైడ్ ప్రింప్స్ | 7183.60 | 8.30 |
| సీ క్రాబ్ | 625.84 | 0.72 |
| మడ్ క్రాబ్ | 21.23 | 0.02 |
| లాబస్టర్స్ | 17.22 | 0.02 |
| నాన్ పినైడ్ ప్రింప్స్ | 4.50 | 0.01 |
| మొత్తంక్రస్టసీన్స్ | 7852.39 | 9.07 |
| మాల్కస్క్ | | |
| స్క్విడ్ | 7181.57 | 8.30 |
| కటిల్ ఫిస్ | 5062.95 | 5.85 |
| ఆక్టోపస్ | 1487.84 | 1.72 |
| మొత్తం మాల్కస్క్ | *13732.36* | *15.86* |
| మొత్తం షెల్ ఫిస్ | 21584.75 | 24.93 |
| గ్రాండ్ టోటల్ | 86568.64 | 100.00 |

## ప్రాంతాల వారీగా లభించిన చేపల ఉత్పత్తి

ప్రాంతాల వారీగా సేకరించిన చేపల అత్యధికంగా నమోదులో సౌత్ వెస్ట్ తీరం (కేరళ, కర్నాటక, మరియు గోవా పరిధిలోని **15** హార్బర్లు) నమోదు చేసింది. **37,099.25** టన్నులు (అంటే **43**శాతం) ఉత్పత్తి సాధించింది. నార్త్ వెస్ట్ తీరం (మహారాష్ట్ర, గుజరాత్ తీరం పరిధిలోని **7** హార్బర్లు) **37020.39** టన్నులతో (**43**శాతం)తో తర్వాత స్థానంలో నిలిచింది. (పట్టిన. 3).





చిత్రం *3*. ప్రాంతాల వారీగా జనవరి *2018*లో నమోదు అయిన చేపల ఉత్పత్తి

# ఫోకస్ ఏరియా

దక్షిణ తూర్పు ప్రాంతంలోని తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ పరిధిలోని 13 హార్బర్లలో లభించిన చేపల ఉత్పత్తి కేవలం 5140.83 టన్నులు (కేవలం 6శాతం)గానే నమోదు అయింది. నార్త్ ఈస్ట్ ప్రాంతమయిన ఒడిషా, పశ్చిమబెంగాల్ లోని 10 హార్బర్లలో వచ్చిన చేపల ఉత్పత్తి 7308.17 టన్నులుగా (8శాతం) నమోదు అయింది.

సౌత్ వెస్ట్ మరియు నార్త్ ఈస్ట్ తీర ప్రాంతాల్లో ఇతర విభాగాల కంటే పీలేజి ఫిష్ ల్యాండింగ్ చాలా ఎక్కువగా ఉంది అయితే నార్త్ వెస్ట్లో డెమెర్సల్ ఫిష్ స్టాక్, పెలాగ్ ఫిన్ ఫిష్ మరియు షెల్ ఫిషెస్ (పట్టిక కంటే ఎక్కువ పరిమాణం కలిగివున్నాయి. సౌత్ ఈస్ట్ లో ల్యాండింగ్ షెల్ఫిష్ ఎక్కువ కనిపించింది. సౌత్ ఈస్ట్ మినహా అన్ని ప్రాంతాలలో షెల్ఫిష్ అత్యల్పంగా ఉంది.

ఈ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తున్న ఐదు చేపల రకాల వివరాలు ఆయా ప్రాంతాల వారీగా ఈ పట్టికలో ఇవ్వబడ్డాయి (టేబుల్ 3).




*చిత్రం 4. ప్రతీ ప్రాంతంలో మొత్తం ల్యాండింగ్స్ యొక్క సహకారం (టన్నులలో)ను విభాగాల వారీగా పోల్చడం*

**టేబుల్ 3. జనవరి 2018లో ఒక్కో ప్రాంతంలో లభించిన వాటి వివరాలు**


| రకం | టన్నుల్లో | ప్రాంతంలో లభించిన ఉత్పత్తి వాటా |
|---|---|---|
| సౌత్ వెస్ట్ (నైరుతీ) | | |
| ఇండియన్ మెకరెల్ | 5141.47 | 13.86 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 5133.74 | 13.84 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 3502.97 | 9.44 |
| స్క్విడ్ | 3176.81 | 8.56 |
| కటిల్ ఫిష్ | 1611.78 | 4.34 |
| నార్త్ వెస్ట్ (వాయువ్య) | | |
| రిబ్బన్ ఫిష్ | 5342.27 | 14.43 |
| బుల్స్ ఐ – డస్కీ ఫిన్డ్ | 4403.10 | 11.89 |
| స్క్విడ్ | 3509.19 | 9.48 |
| కటిల్ ఫిష్ | 2716.96 | 7.34 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2647.30 | 7.15 |
| సౌత్ ఈస్ట్ (దక్షిణ తూర్పు) | | |
| ట్యూనా | 534.66 | 10.40 |
| కటిల్ ఫిష్ | 495.43 | 9.64 |
| రిబ్బన్ ఫిష్ | 375.83 | 7.31 |
| వైట్ ప్రాన్ | 282.95 | 5.50 |
| స్క్విడ్ | 279.37 | 5.43 |
| నార్త్ ఈస్ట్ (ఉత్తర తూర్పు) | | |
| క్రోకర్ | 1004.58 | 13.75 |
| గోల్డన్ ఆంకోవి | 597.73 | 8.18 |

| | | |
|---|---|---|
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 563.48 | 7.71 |
| రిబ్బన్ ఫిష్ | 519.72 | 7.11 |
| కారక్కడి రొయ్యలు | 378.27 | 5.18 |

## రాష్ట్రాల వారీగా ఉత్పత్తి వివరాలు

భారతదేశంలోని ప్రధానంగా ఉన్న తొమ్మిది తీరప్రాంత రాష్ట్రాల్లో ఒక్కటైనా గుజరాత్ జనవరి మాసంలో సముద్ర చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉంది. మొత్తం ఉత్పత్తిలో 30శాతం అంటే 25, 846. 79 టన్నుల చేపలు (పట్టిక5) లభించాయి. 21శాతం అంటే 18,124.18 టన్నులతో కేరళ రాష్ట్రం రెండోస్థానంలో ఉంది. రాష్ట్రాల మొత్తం ఉత్పత్తిలో 18శాతం అంటే 15386.36 టన్నులతో మూడోస్థానం ఆక్రమించింది. మొత్తం దేశంలోని ఉత్పత్తిలో 85శాతం మూడు రాష్ట్రాల్లోనే ఉంది. తూర్పు తీరంలో పశ్చిమబెంగాల్ 4755.69 టన్నులు(5శాతం) ఉత్పత్తి చేసింది. అందరి కంటే తక్కువగా ఆంధ్రప్రదేశ్ 2134.53 టన్నుల ఉత్పత్తి మాత్రమే జరిగింది.

జనవరిలో ఆయా రాష్ట్రాల ఉత్పత్తిలో కీలకపాత్ర పోషించిన 5 రకాలు చేపలు వివరాలు పట్టిక 4లో ఇవ్వబడ్డాయి.




చిత్రం 5. జనవరి 2018లో రాష్ట్ర వారీగా చేపల ల్యాండింగ్స్ (టన్నులలో)

టేబుల్ 4 . జనవరి 2018లో వివిధ రాష్ట్రాల్లో లబించిన చేపల ఉత్పత్తి వివరాలు

| ఉత్పత్తి | టన్నుల్లో | మొత్తం దేశంలోని ఉత్పత్తిలోని రాష్ట్రం వాటా |
|---|---|---|
| కేరళ | | |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2112.62 | 11.66 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 2001.97 | 11.05 |
| స్క్విడ్ | 1408.10 | 7.77 |
| కటిల్ ఫిష్ | 1163.66 | 6.42 |
| ఇండియన్ మెకరెల్ | 1018.97 | 5.62 |
| కర్నాటక | | |
| ఇండియన్ మెకరెల్ | 3002.45 | 19.51 |
| ఇండియన్ఆయిల్ సార్డైన్ | 2548.67 | 16.56 |
| స్క్విడ్ | 1482.01 | 9.63 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 1369.96 | 8.90 |
| బుల్స్ ఐ డస్కీ ఫిన్డ్ | 590.63 | 3.84 |
| గోవా | | |
| ఇండియన్ మెకరెల్ | 1120.05 | 31.21 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 583.10 | 16.25 |
| లిటిల్ టన్నీ | 408.40 | 11.38 |
| ట్యూనా | 361.29 | 10.07 |
| స్క్విడ్ | 286.70 | 7.99 |
| మహారాష్ట్ర | | |
| ఇండియన్ మెకరెల్ | 984.73 | 8.81 |
| హార్స్ మెకరెల్ | 965.87 | 8.64 |
| స్క్విడ్ | 960.39 | 8.60 |
| క్రోకర్ | 904.59 | 8.10 |
| రిబ్బన్ ఫిష్ | 894.27 | 8.00 |
| గుజరాత్ | | |
| రిబ్బన్ ఫిష్ | 4448.00 | 17.21 |
| బుల్స్ ఐ డస్కీ ఫిన్డ్ | 4403.10 | 17.04 |
| స్క్విడ్ | 2548.80 | 9.86 |
| కటిల్ ఫిష్ | 2293.90 | 8.87 |

| | | |
|---|---|---|
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 2149.50 | 8.32 |
| తమిళనాడు | | |
| కటిల్ ఫిష్ | 467.71 | 15.56 |
| స్క్విడ్ | 252.70 | 8.41 |
| ట్యూనా | 205.17 | 6.82 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 141.49 | 4.71 |
| ఇండియన్ మెకరెల్ | 120.06 | 3.99 |
| ఆంధ్రప్రదేశ్ | | |
| ట్యూనా | 329.49 | 15.44 |
| రిబ్బన్ ఫిష్ | 286.41 | 13.42 |
| వైట్ ప్రాన్ | 212.19 | 9.94 |
| బ్రౌన్ ష్రింప్ | 198.87 | 9.32 |
| పింక్ ష్రింప్ | 186.97 | 8.76 |
| ఒడిషా | | |
| క్రోకర్ | 514.83 | 20.17 |
| గోల్డెన్ ఎంకోవి | 253.42 | 9.93 |
| రిబ్బన్ ఫిష్ | 243.95 | 9.56 |
| సోల్ ఫిష్ | 184.08 | 7.21 |
| జపనీస్ థ్రెడ్ ఫిన్ బ్రీమ్ | 170.62 | 6.68 |
| పశ్చిమబెంగాల్ | | |
| క్రోకర్ | 489.748 | 10.30 |
| ఇండియన్ ఆయిల్ సార్డైన్ | 479.192 | 10.08 |
| గోల్డెన్ ఎంకోవి | 344.311 | 7.24 |
| బాంబే డక్ | 327.804 | 6.89 |
| ఇండియన్ మెకరెల్ | 296.240 | 6.23 |

## హార్బర్ వారీగా లభించిన ఉత్పత్తి

పట్టికలు, 6 మరియు 7లో ఈ నెలలో పశ్చిమ, తూర్పు తీరంలోని ఎంపిక చేసిన హార్బర్ల వారీగా వివరాలు ఇవ్వడం జరిగింది. మొత్తం 46 హార్బర్లలో కేరళలోని బేపోర్ హార్బర్ అత్యధికంగా 10888.50 టన్నులను(13 శాతం) ఉత్పత్తి చేసింది. తర్వాత స్థానంలో గుజరాత్ లోని వీరావల్ హార్బర్ 10539.70 టన్నులు (12 శాతం) నమోదు చేసింది. గుజరాత్ లోని మరో హార్బర్ పోరుబందర్ 9135.09 (11 శాతం) టన్నులతో మూడోస్థానంలో ఉంది. తర్వాత మాంగళూర్ హార్బర్ 7048.87 టన్నులు(8 శాతం)తో తదుపరిస్థానంలో ఉంది. తూర్పు తీరం పశ్చిమబెంగాల్ లోని దేశ్ ప్రాణ్ హార్బర్ 1822.31 టన్నులు(2 శాతం) ఉత్పత్తి నమోదు చేసింది. పశ్చిమతీరంలోని 22 లోని 15 హార్బర్లలో 1000 టన్నులు చొప్పున ఉత్పత్తి సాధించాయి. తూర్పు తీరంలో మొత్తం 24 హార్బర్లలో కేవలం 3 మాత్రమే 1000 టన్నులకు పైగా ఉత్పత్తి సాధించాయి. కేరళలోని విరంజమ్ హార్బర్ అతితక్కువ(31.14 టన్నులు) ఉత్పత్తి నమోదు చేసింది.




చిత్రం 6. జనవరిలో.పశ్చిమతీరంలో హార్బర్ల వారీగా ఉత్పత్తి వివరాలు




చిత్రం 7. జనవరి 2018లో తూర్పుతీరంలో హార్బర్ల వారీగా ఉత్పత్తి

## తీరానికి వచ్చిన పడవల ఆధారంగా అంచనాలు

జనవరి 2018ల మొత్తం 33568 బోట్లు సముద్రతీరానికి వచ్చాయి. ఇందులో వీరావాల్ హార్బర్ కు అత్యధికంగా 4677 బోట్లు నమోదయ్యాయి. 3106 బోట్లతో పోరుబందర్ రెండోస్థానంలో ఉంది. మొత్తం 46 హార్బర్లలో కేవలం 7 చోట్ల మాత్రమే వెయ్యికి పైగా పడవలు వచ్చినట్టు నమోదైంది. బోట్లు

## ఫోకస్ ఏరియా

తీరానికి వచ్చిన సమయం ప్రకారం వివరాలు పట్టిక 5 లో ఇవ్వబడ్డాయి. 78శాతం ఉత్పత్తి ఆయా హార్బర్లు గుర్తించిన ట్రాలర్స్ ఫిషింగ్ వెసెల్స్ ద్వారానే జరిగింది. మిగిలిన చేపల ఉత్పత్తి పర్స్ సీనర్స్, రింగ్ సీనర్స్, గిల్ నెట్టర్స్, లాంగ్ లైనర్స్ మరియు సంప్రదాయ మత్స్యకారుల ద్వారా వచ్చింది.

టేబుల్ 5. జనవరి 2018లో వెయ్యికి పైగా బోట్లు వచ్చిన హార్బర్ల వివరాలు

| క్రమ సంఖ్య | ఫిషింగ్ హార్బర్ పేరు | రాష్ట్రం | ల్యాండ్ అయిన బోట్ల సంఖ్య |
|---|---|---|---|
| 1 | వీరావల్ | గజురాత్ | 4677 |
| 2 | పోరుబందర్ | గజురాత్ | 3106 |
| 3 | మాంగ్రోల్ | గజురాత్ | 2658 |
| 4 | మంగళూర్ | కర్నాటక | 2092 |
| 5 | మల్పే | కర్నాటక | 2001 |
| 6 | హార్నె | మహారాష్ట్ర | 1362 |
| 7 | రత్నగిరి మిర్కార్వాడ) | మహారాష్ట్ర | 1042 |

### ఉత్పత్తి డేటా విశ్లేషణ

జనవరి 2018కి, అంతకుముందు నెలలకు సంబంధించిన వివరాలలో పోల్చి సమగ్రమైన సమాచారం టేబుల్ 6లో ఇవ్వబడింది. డిసెంబర్ 2017తో పోల్చితే జనవరి 2018లో 3700 టన్నులకు పైగా ఛపేపల ఉత్పత్తులు పెరిగాయి. మొత్తం మత్స్యసంపదలో పేలాజిక్ ఫిన్ ఫిష్ రకం ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతోంది. అయితే 5శాతం తగ్గుదల కనిపించింది. 4శాతం డిమెర్సల్ పిన్ ఫిష్ ఉత్పత్తి పెరిగింది. షెల్ ఫిష్ కూడా గతం కంటే 1శాతం అధికంగా ఉంది. రిబ్బన్ ఫిష్ ఇప్పటికీ ప్రధాన వాటాదారుగా కొనసాగుతోంది. ఇండియన్ ఆయిల్ సార్డైన్ ఐదోస్థానంలో ఉంది.

గుజరాత్ రాష్ట్రం చేపల ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉంది. కానీ హార్బర్ వారీగా చూస్తే మాత్రం కేరళ రాష్ట్రంలోని బైపోర్ నెంబర్ వన్ గా ఉంది. మొత్తం సముద్ర ఉత్పత్తిలో బైపోర్ తర్వాత వీరావల్ రెండోస్థానంతో సరిపెట్టుకుంది. ఇక బోట్లు విషయంలో గత ఏడాది డిసెంబర్ 2017 కంటే జనవరి 2018లో 14వందలకు పైగా పెరిగాయి.

టేబుల్ 6. విశ్లేషణాత్మక డేటా

| | నవంబర్ 2017 | డిసెంబర్ 2017 | జనవరి 2018 |
|---|---|---|---|
| మొత్తం మత్స్య సంపద | 1,04,988.48 t | 82,849.37 t | 86,568.64 t |
| పెలాజిక్ ఫిన్ ఫిష్ | 54,485.10 t (52%) | 39,510.15 t (48%) | 37,443.01 t (43%) |
| డిమెర్సల్ ఫిన్ ఫిషెస్ | 25,499.46 t (24%) | 23,492.34 t (28%) | 27,540.88 t (32%) |
| షెల్ ఫిషెస్ | 25,003.91 t (24%) | 19,846.87 t (24%) | 21,584.75 t (25%) |
| అత్యధికంగా లభించిన ఉత్పత్తుల వివరాలు | ఇండియన్ ఆయిల్ సార్డైన్ (15%) | ఇండియన్ ఆయిల్ సార్డైన్ (10%) | రిబ్బన్ ఫిష్ (9%) |
| అత్యధికంగా ఉత్పత్తి సాధించిన రాష్ట్రం | గుజరాత్ (26%) | గుజరాత్ (30%) | గుజరాత్ (30%) |
| అత్యధికంగా ఉత్పత్తి సాధించిన హార్బర్ | వీరావల్ (13%) | వీరావల్ (13%) | బేపోర్ (13%) |
| వచ్చిన మొత్తం పడవలు | 36,858 | 32,115 | 32,115 |

*మొత్తం ఉత్పత్తిలో శాతం

### సమ్మరి

జనవరి 2018లో దేశంలోని మొత్తం 46 ప్రధాన హార్బర్ల ద్వారా సాధించిన ఉత్పత్తి మొత్తం 86568.64 టన్నులు. డిమెర్సల్ ఫిన్ ఫిషెస్ మరియు షెల్ ఫిష్ కంటే పేలాజిక్ ఫిన్ ఫిష్ అత్యధికంగా హార్బర్లకు చేరుకుంది. మొత్తం వచ్చిన ఉత్పత్తిలో రిబ్బన్ ఫిష్ భాగస్వామ్యం ఎక్కువగా ఉంది. పశ్చిమతీరంలోని రాష్ట్రాలన్నీ కలిపి అత్యధికంగా అంటే 85శాతం ఉత్పత్తిని సాధించాయి. అందులోనూ సౌత్ వెస్ట్ తీరం ఎక్కువగా 43శాతం ఉత్పత్తిలో ముందుంది. మొత్తం 9 సముద్రతీరం ప్రాంతాలున్న మనదేశంలో గుజరాత్ అత్యధికంగా ఉత్పత్తిలో ముందువరసలో ఉంది. 46 హార్బర్లలో 18 చోట్ల మాత్రమే వెయ్యికి పైగా బొట్ల చేపలవేటలో ఉన్నాయి. బేపోర్ హార్బర్ మత్స్యసంపదలో ముందుంది. అయితే వీరావల్ అత్యధికంగా బోట్లు చేరుకున్న హార్బర్ గా రికార్డు ఉంది.

ఫోకస్ ఏరియా

# బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ పార్చునస్ పెలాజికస్ సాధికారప్రాజెక్టు

**Dr. జి. సంజీవిరాజ్**
కోఆర్డినేటర్, BSC FIP ప్రోగ్రామ్, క్రాబ్ మాంసం ప్రాసెసర్స్ అసోసియేషన్, ఇండియా

ప్రపంచవ్యాప్తంగా ప్రోటీన్లుండే ఆహారానికి ముఖ్యంగా జంతు సంబంధ ప్రోటీన్ ఫుడ్ కు డిమాండ్ పెరుగుతోంది. చేపలు మరియు అనుబంధ ఉత్పత్తులకు డిమాండ్ ఉంది. ముఖ్యంగా సముద్రంలో స్వచ్ఛమైన జలాల్లో ఉండే పర్యావరణహితంగా ఉండే జలచరాలైన చేపలు, నత్తల మంసానికి రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది.

దేశీయంగానే కాదు. ప్రపంచవ్యాప్తంగా కూడా సముద్ర జలచరాలతో పాటు. రొయ్యల పరిశ్రమ సింహభాగం ఆక్రమించింది. సముద్రంలో లభించే రొయ్యలతో పాటు ఆక్వా సాగు ద్వారా వచ్చే మాంస ఉత్పత్తులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. దేశీయ అవసరాల్లో కూడా ఇవి కీలకపాత్ర పోషిస్తున్నాయి.

జలచరాల్లోని చేపల ఉత్పత్తిలో పీతలు కూడా ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి.



ట్యూటికోరన్ జిల్లా వెల్లపట్టి గ్రామంలో సముద్రం నుంచి వచ్చిన బ్లూ స్విమ్మింగ్ పీతలు

సముద్ర జలాలతో పాటు ఉప్పునీటిలో సాగుచేస్తున్న పీతలు ఎగుమతి అవుతున్నాయి. పెద్ద ఎత్తున ఎగుమతి చేస్తున్న పీతలను శాస్త్రీయంగా సిల్లా ట్రాంకాబారికస్ అని. తక్కువ స్థాయిలో ఉండే పీతలను సిల్లా సరేటా అని పిలుస్తుంటారు. సముద్రం నుంచి రకరకాల పీతలు దొరుకుతున్నాయి. అయితే అందులో తినదగినవి పరిమితంగానే ఉన్నాయి. ఇందులో పీతల్లో పెద్దదిగా పిలిచేవాటిలో పార్చ్యూనస్ పెలిజికస్ ఒకటి – దీనిని బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ (BSC) అని పిలుస్తుంటారు. దేశీయ మార్కెట్ తో పాటు ప్రపంచమార్కెట్ లో దీనికి డిమాండ్ ఉంది. ఈ పీతలు భారతదేశంలోని అన్ని తీరప్రాంతాల్లోని హార్బర్లలో విరివిగా లబిస్తుంది. సంప్రదాయ పద్దతుల్లో చేపలవేట సాగించే మత్స్యకారులు హార్బర్ కు తీసుకొస్తుంటారు. ఫైబర్ గ్లాస్, ప్లాస్టిక్ లేదా ట్రాలర్స్ ఈ పీతలు పడుతుంటారు.

## బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ - పార్చ్యూనస్ పెలాజికస్

ఇది సముద్ర జలాల్లో ఉంటుంది. నీళ్లలో స్వేచ్ఛగా ఈదుతుంది. సముద్రంలో సమృద్ధిగా ఆహారం ఉండే ప్రాంతాల్లోనే సహజంగా జీవిస్తుంది. 18-22 సెంటీమీటర్ల వరకు పెరుగుతుంది. అంతేకాదు దీనికి జననశక్తి కూడా అధికంగా ఉంటుంది. సముద్రజలాలు శుభ్రంగా, స్వచ్ఛంగా ఉన్నచోటకు ఈ పీతలు తరలిపోతుంటాయి. దీని గుడ్లు ముందుగా పసుపు వర్ణంలో ఉన్నా. తర్వాత నారింజ, గోధుమ రంగుల్లోకి మారుతుంది. ఆడ, మగ పీతల మధ్య సంయోగక్రియ ద్వారా సంతతి పెరుగుతుంది. సంయోగ క్రియ జరిగినప్పుడు మగ పీతలోని స్పెర్మాటోజియాను ఆడ పీతలోని వెంట్రోల్ లో ఉన్న స్పెర్మనోతికాలో డిపాజిట్ చేస్తుంది. ఒకసారి ఫలదీకరణ జరిగిన తర్వాత పీత గుడ్లు గోధుమ రంగులోకి మారిపోతాయి, పూర్తిగా పరిపక్వం చెందుతున్న సమయంలో గుడ్లు నల్ల రంగులోకి మారుతుంది. ఫలదీకరణ గుడ్లు సూక్ష్మజీవ చిన్న ప్లాంక్టోనిక్ లార్వాగా మారతాయి.ఈ లార్వా దశలో ఉన్న పీతలు క్రమంగా బాల్యదశకు ఎదుగుతుంటాయి. భారత ద్వీపం యొక్క తీరప్రాంతాల్లో ఈ బ్లూ స్విమ్మింగ్ పీతలు ఎక్కువగా పెరుగుతున్నట్టు గుర్తించారు.

దేవుడిచ్చిన వరంలా మనదేశానికి 8 వేల కిలోమీటర్లకు పైగా సుదీర్ఘమైన సముద్రతీరముంది. తమిళనాడు రాష్ట్రం ఒక్కటే 1076 కిలోమీటర్ల తీరప్రాంతం కలిగి ఉంది. దేశంలోని అన్ని తీరప్రాంతాల్లోనూ బ్లూస్విమ్మింగ్ క్రాబ్స్ లభిస్తాయి. అయితే తూర్పు తీరంలో ఈ సంపద అధికంగా ఉంది. పశ్చిమ తీరంలో ఇవి సీజనల్ గా మాత్రమే లభిస్తాయి. గల్ఫ్ ఆఫ్ కచ్, కార్వార్ తీర ప్రాంతాల్లో సగటున ఏడాదికి 500-700 మెట్రిక్ టన్నులు లభిస్తుంది. తూర్పు తీరంలోని మూడు ప్రధాన హార్బర్లలో అధికంగా ఉన్నట్టు గుర్తించారు. అవి గల్ఫ్ ఆఫ్ మన్నార్ లేదా జిఓఎం, పాల్క్ బే లేదా పీ.బీ. మరియు దీనికి ఎగువన పశ్చిమ బెంగాల్ వరకు ఉన్న ప్రాంతం. ఈ మూడింట్లో అధికంగా పీతలు లబిస్తాయి. అప్పటి నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ - జిఓఎం మరియు



బెర్రీడ్ పీతలు

## ఫోకస్ ఏరియా

పి.బి.తీరంలో పీతలు లబించే గ్రామాలుచాలానే ఉన్నాయి. కాకినాడ తీరంలో సాధారణంగా సీజనల్ ఫిషింగ్ జరుగుతుంది. కేవలం వర్షాకాలంలో మాత్రమే ఉంటుంది. ఏడాదికి ఇక్కడ **80-100** టన్నుల పీతలు లభిస్తున్నాయి. పి.బి. జోన్ లో సగటున 5వందల మెట్రిక్ టన్నుల పీతలు లభ్యమవుతున్నాయి. జి.ఓ.ఎమ్. రీజన్ నుంచి ఏడాదికి సుమారు **2000-3000** మెట్రిక్ టన్నుల



డేటా సేకరిస్తున్న సి.ఎం.పి.ఎ. క్షేత్ర కార్మికులు



గిల్ నెట్ నుంచి పీతలను దింపుతున్న మత్స్యకారులు

పీతలు ఉత్పత్తి జరుగుతుంది. దేశంలోని రెండు తీర ప్రాంతాల్లోని గ్రామాల నుంచి బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ పెద్ద ఎత్తున దొరుకుతున్నాయి.

సాగు చేస్తున్న పీతల్లో దేశీయంగా మార్కెట్లకు **20**శాతం వెళుతుంది. మిగిలిన 80శాతం పీతలు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లోని మార్కెట్లకు ఎగుమతి అవుతున్నాయి. సుమారు **40**శాతం వరకు పీతలు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ కు డిమాండ్ భాగా పెరుగుతుంది. అందుకనుగుణంగా పీతల ఉత్పత్తి, సముద్రంలో వాటి పెరుగుదలకు అనుకూలంగా ఉండే వాతావరణం కల్పించడం, గుడ్ల దశలో జాగ్రత్తలు, నిర్వహణ, అవసరమైన సదుపాయాలు కల్పించడం వంటి వాటిపై ప్రత్యేక శ్రద్ధ అవసరం.

## క్రాబ్ మీట్ ప్రాసెసర్స్ అసోసియేషన్ (సి.ఎం.పి.ఎ.), ఇండియా

పీతల ఎగమతి సంస్థలు సభ్యులుగా క్రాబ్ మీట్ ప్రాసెసర్స్ అసోసియేషన్ , ఇండియా ఏర్పాటు చేయడం జరిగింది. సంస్థ ఆధ్వర్యంలో బ్లూ స్విమ్మింగ్ క్రాబ్(బి.ఎస్.సి.) కోసం ఫిషరీ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.ఐ.పి) చేపట్టడం జరిగింది. భారతదేశంలో ప్రత్యేకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి నేషనల్ ఫిషరీస్ ఇన్ స్టిట్యూట్ , అమెరికాకు చెందిన క్రాబ్ కౌన్సిల్ (ఎన్.ఎఫ్.ఐ., సి.సి.)లు ఆర్థికంగా, సాంకేతికంగా సహకరించాయి.

నియమావళి 1. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ జీవన స్థితిగతులు – సుస్థిరత మరియు, గుడ్లు పెట్టేదశలో బి.ఎస్.సి. యొక్క సమర్థత

నియమావళి 2. పర్యవారణ స్థితిగతులు - పర్యావరణ పరిస్థితులు మరియు లబించిన పీతల డేటా విశ్లేషణ

నియమావళి 3. బి.ఎస్.సి. చేపల నిర్వహణ తీరు – విభిన్న వ్యక్తులు, సంస్థల బాగస్వామ్యం ఇందులో ఉంటుంది. మత్స్యకారులు, ఏజెంట్లు, పరిశ్రమలు మరియు గ్రామ, మండల, జిల్లా పరిపాలనా అధికారులు, రాష్ట్ర మత్స్యశాఖ మరియు రాష్ట్ర ప్రభుత్వం కూడా పర్యవేక్షిస్తుంది.

Mr. సి.హెచ్. కిషోర్ కుమార్, డైరెక్టర్, శాండి బే సీఫుడ్స్ (India) ప్రైవేట్ లిమిటెడ్ మరియు వైస్ ఛైర్మన్ ఎమ్.పి.ఇ.డి.ఏ. ప్రస్తుతం సి.ఎమ్.పి.ఎ. అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు.

## నేషనల్ ఫిషరీష్ ఇన్ స్టిట్యూట్ (ఎన్.ఎఫ్.ఐ) క్రాబ్ కౌన్సిల్

ఎన్.ఎఫ్.ఐ క్రాబ్ కౌన్సిల్ పీతల మార్కెట్ నిలకడగా ఉంచడానికి పనిచేసే సంస్థ. ఎన్.ఎఫ్.ఐ క్రాబ్ కౌన్సిల్ సభ్యులు ఉత్పత్తిచేసే బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ లో **85**శాతం అమెరికాకు ఎగుమతి చేస్తుంటారు. అమెరికా సీఫుడ్ కంపెనీస్ అసోసియేషన్ గుర్తించిన క్రాబ్ కౌన్సిల్ పిషరీస్ యొక్క ప్రాముఖ్యతను గమనించాయి. అంతర్జాతీయ వ్యాపారంతో పాటు. దేశీయంగా ఆర్ధికంగా దీనికి మార్కెట్ పరిధిని తెలుసుకున్నాయి. ఎన్.ఎఫ్.ఐ క్రాబ్ కౌన్సిల్ సభ్యులు ఫిషరీస్ ఉత్పత్తిలోనూ, ఆర్ధికంగా అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా పరిశ్రమను అభివృద్ధి చేయడంతో పాటు. పర్యావరణ పరంగా జాగ్రత్తలు తీసుకునేలా మేనేజ్ మెంట్లను ప్రోత్సహిస్తుంది. నిమయ నిబంధనలు పాటించేవిధంగా కౌన్సిల్ తగు చర్యలు తీసుకుంటుంది. కౌన్సిల్ ప్రాధమిక లక్ష్యం. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ ఉత్పత్తి తగ్గకుండా చూసుకోవడం. దీనిపై ఆధారపడిఉన్న సమాజం యొక్క భవిష్యత్తును ద్రుష్టిలో పెట్టుకుని ప్రస్తుతం మరియు భవిష్యత్తులో వాటి ఉత్పత్తి తగ్గకుండా జాగ్రత్తలు తీసుకోవడం. అవగాహన, శిక్షణ వంటి కార్యక్రమాలతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రాబ్ మార్కెట్ సుస్థిరత కోసం కౌన్సిల్ పనిచేస్తుంది. ఇందులోని సభ్యుల యొక్క ప్రయోజనాలను కాపాడుతుంది. **2009**లో ఈ కౌన్సిల్ ఏర్పాటైంది. ఇందులో **17** సభ్యకంపెనీలున్నాయి. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ ను **85**శాతం అమెరికాకు ఎగుమతి చేస్తున్న కంపెనీలు ఇందులో సభ్యులుగా ఉన్నారు.

ఎన్.ఎఫ్.ఐ. క్రాబ్ కౌన్సిల్ కార్యకలపాలను విస్తరించడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ ఉత్పత్తి, మరియు ఎగుమతి చేస్తున్న వివిధ దేశాల్లో అసోసియేషన్లకు మార్కెట్ మరింత సుస్థిరత సాధించడం కోసం నిధులు కేటాయించింది. ఇండోనేషియన్ క్రాబ్ ఆఫ్ క్రాబ్ ప్రొడ్యూసర్స్ – లేదా **2007**లో ఏర్పాటు చేసిన ఏ.పి.ఆర్.ఐ. ఇక ఫిలిప్పీన్స్ అసోసియేషన్ ఆఫ్ క్రాబ్ ప్రొడ్యూసర్స్ ఇంక్ (**2009**లో ఏర్పాటు అయిన పి.ఏ.సి. పి.ఐ), **2010**లో వియత్నాంఅసోసియేషన్ ఆఫ్ సీఫుడ్ ఎక్స్ పోర్టర్స్ అండ్ ప్రాసెసర్స్ (వి.ఎ.ఎస్.ఇ.పి).క్రాబ్ కౌన్సిల్ ఏర్పాటైంది. థాయ్ క్రాబ్ ప్రోడక్ట్ గ్రూప్ (టి.సి.పి. జి.) **2012**లో ఏర్పాటైంది. **2012**లో ఏర్పాటు అయిన ఇండియన్ క్రాబ్ ప్రోడక్ట్ ప్రొడ్యూసర్స్ గ్రూప్ (ఐ.సి.పి.జి) మరియు సీఫుడ్ ఎక్స్ పోర్టర్స్ ఆఫ్ శ్రీలంక (ఎస్.ఇ.ఎ. ఎస్.ఎల్. **2013**లో కార్యక్రమాలను మొదలుపెట్టింది. ఇవి నిధులను సమకూర్చడం ద్వారా ఫిషరీస్ డెవలప్ మెంట్ కోసం పనిచేస్తుంటాయి.

ముందుగా కౌన్సిల్ కు నివేదికలు సమర్పించిన అనుమతులు తీసుకుంటాయి. **2017**లో బి.ఎస్.సి. ఎఫ్.ఐ.పి. సి.ఎం.పి.ఏ. పరిధిలో కార్యక్రమాలు నిర్వహించడం మొదలుపెట్టింది. దేశీయంగా ఉత్పత్తి చేసే సంస్థలకు కూడా ఆర్ధిక వనరులు సమకూర్చేందుకు **2011**లో కౌన్సిల్ అంగీకరించింది. తక్కువ పరిమాణం ఉండే పీతలు ఉత్పత్తి చేస్తున్నవారికి సాయం అందించి. అమ్మకాలకు అనుగుణంగా కనీసం **8** సెంటీమీటర్ల పరిమాణంలో ఉండేవిధంగా మరియు మత్స్యసంపద పెంపొందించడానికి, సుస్థిరత సాధించడానికి ప్రోత్సహిస్తుంది. మెరుగైన పద్దతులపై వారికి అవగాహన కల్పిస్తుంది. **2017**లో ఎగుమతి చేసే **7** కంపెనీలు యాక్టీవ్ సభ్యులుగా క్రాబ్ మీట్ ప్రాసెసర్స్ అసోసియేషన్ (సి.ఎం.పి.ఎ.) రిజిస్టర్ చేశారు.

## ఫిషరీ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.ఐ.పి.)

ఫిషరీ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్.ఐ.పి) ని యూ.ఎస్. క్రాబ్ కౌన్సిల్ కు చెందిన నేషనల్ పిషరీస్ ఇన్ స్టిట్యూట్ చేపట్టింది. **2013** నాటికి పీతల ఎగుమతులు చేస్తున్న అన్ని దేశాలు కూడా ఇందులో పాల్గొన్నాయి. ఇండోనేషియా **2013** నుంచి దీనిపై స్టడీ చేస్తుంది. వియత్నాం, పిలిప్పీన్స్, థాయ్ లాండ్, శ్రీలంక మరియు భారతదేశం **2017** మధ్య నుంచి ఇందులో బాగస్వామ్యం అవుతున్నాయి. ఎఫ్.ఐ.బి. ని ముందుగా పీతలు అధికంగా లభించే తమిళనాడులోని ట్యూటకోర్న్ జిల్లా వెల్లపట్టి లో మొదలుపెట్టారు. తర్వాత దేశంలోని అన్ని ప్రధాన సెంటర్లలో కూడా విస్తరించారు. ఈ ప్రాజెక్టు చేపట్టేముందు తమిళనాడులో లబించే క్రాబ్ డేటా మొత్తం సేకరించారు. **2017** జులైలో మొదలుపెట్టిన ఈ ప్రాజెక్టు కు కో ఆర్డినేటర్ గా డాక్టర్. జి. సంజీవరాజ్ మరియు ఇద్దరు ఫీల్డ్ సిబ్బందిని నియమించారు. అప్పటి నుంచి ట్యుటికోర్న్ పరిధిలోని వెల్లపట్టి తో పాటు.. రామనాధపురం జిల్లాలోని పీతలు మాత్రమే లభించే చాలా గ్రామాల్లోని ఉత్పత్తి వివరాలను సేకరించడం మొదలుపెట్టారు.

మొత్తం ఉత్పత్తి కేజీల్లో, మొత్తం ఆయా సెంటర్లలో లభించిన పీతల సంఖ్య, మేల్, ఫిమేల్ సంఖ్య డేటాను సేకరించారు. ఆయా గ్రామాల్లో లబించిన ఆడ,



బ్యాంకాక్ మీటింగ్ వద్ద విభిన్న దేశాలకు చెందిన ప్రతినిధులు

మగ రేషియోతో పాటు ప్రతిరోజూ లబించిన మొత్తం క్రాబ్ డేటా వివరాలూ అంకెల్లో విడివిడిగా సేకరిస్తూ వచ్చారు. ఆడ, మగ పీతల పరిమాణం విడివిగా వాటి బరువు సేకరించారు. అరుదుగా దొరికే పీతల రకాల గురించి కూడా తెలుసుకున్నారు. ఆడ, మగ మధ్య బరువు వ్యత్యాసం తక్కువగా ఉన్నట్టు తేలింది. అదే సమయంలో గుడ్ల దశలో ఉండే పీతలు కూడా మొత్తం లబించిన ఉత్పత్తిలో చాలా తక్కువ శాతంగా ఉంది. (**1- 2**శాతం మాత్రమే)

## ప్రాజెక్టులో భాగంగా తీసుకునే చర్యలు

సి.ఎం.పి.ఎ. సమన్వయకర్త డాక్టర్. జి. సంజీప్ రాజ్ ను **2017** జులై 17-23 మధ్య శ్రీలంక డిప్యూటేషన్ పై వెళ్లడం జరిగింది.ఎప్.ఐ.పి. గురించి తెలుసుకోవడానికి వెళ్లారు. శ్రీలంక క్రాబ్ ఎక్స్ పోర్ట్ కౌన్సిల్ సమన్వయకర్త డాక్టర్.స్టీవ్ క్రెక్ ద్వారా సమాచారం వివరాలు తెలుసుకున్నారు. అధ్యక్షుడు కిషోర్ కుమార్ మరియు సి.ఎం.పి.ఎ. సమన్వయకర్త జి. సంజీప్ రాజ్ లు థాయ్ లాండ్ లోని బ్యాంకాక్ లో **2017** సెప్టెంబర్ **29-30** మధ్య జరిగిన ఎప్.ఐ.పి. రెండో సమన్వయకర్తల సమావేశంలో పాల్గొన్నారు. ఎన్.ఎఫ్.ఐ.-సి.సి. మరియు డబ్ల్యూ.డబ్ల్యూ.ఎఫ్.- యూ.ఎస్.ఎ. ప్రతినిధులతో పాటు అన్ని ఆసియా దేశాల ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎన్. ఎఫ్.ఐ సి.సి. ఫిషరీస్ ఇంప్రూవ్ మెంట్ ప్రోగ్రామ్ ఇన్ ఛార్జ్ డాక్టర్ అబ్దుల్ గఫార్ నేతృత్వంలో జరిగింది. దీంతో పాటు నవంబర్ **7, 2017** నాడు సెంట్రల్ మెరైన్ పిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ప్రధాన కార్యాలయం కొచ్చిలో ఓ

సమావేశం నిర్వహించారు. ఎఫ్.ఐ.పి. ను ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశంపై చర్చించారు. మలస్కాస్ ఫిషరీస్ డివిజన్ నుంచి డాక్టర్. సునీల్ మహ్మద్, ముఖ్య శాస్త్రవేత్త డాక్టర్. జోస్లీన్ జోస్, డబ్ల్యూ డబ్ల్యూ. ఎఫ్. ఇండియా ప్రతినిధి డాక్టర్. వినోద్ మలయిలెత్తు, ఎం.ఎస్.సి. ఐ/సి. ఇండియా ప్రతినిధి డాక్టర్. రంజిత్ సుశీలన్, కిషోర్ కుమార్, ప్రెసిడెంట్ మరియు సమన్వయకర్త డాక్టర్. సంజీప్ రాజ్, డాక్టర్. అజితా కుమార్, మిస్టర్ మాయిల్ వాహనమ్ మరియు సి.ఎం.పి.ఎ. సభ్యులు డాక్టర్. జేమ్స్ డేవిడ్ ఈ సమావేశానికి హాజరయ్యారు.



సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ. మండపం రీజనల్ సెంటర్ లో 2018, జనవరి 6న జరిగిన  బాగస్వాముల సదస్సు

## భాగస్వామ్యుల సదస్సు

జనవరి 6, 2018న కార్యక్రమంలోని అందరు బాగస్వాములతో కలిపి సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ. మండపం రీజనల్ సెంటర్ లో సదస్సు నిర్వహించాలని నిర్ణయించారు. మొదటి సమావేశం సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ. ప్రధాన కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రదానంగా ఉత్తమ నిర్వహణా పద్దతుల (బి.ఎం.పి.) పై చర్చించారు. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ పర్యావరణహిత పద్దతుల్లో ఎలా ఉత్పత్తి పెంచాలి, సరైన బరువు, పరిమాణం లేని చిన్న వయసు పీతల సేకరణ ఎలా నియంత్రించాలనే అంశాలపై ప్రధానంగా చర్చించారు. అదే సమయంలో పీతల సంతానోత్పత్తి పెంచడానికి గుడ్ల దశలో నష్టం జరగకుండా తీసుకోవాల్సిన చర్యలపైనా చర్చ జరిగింది. అదే సమయంలో బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ సంతానోత్పత్తి సమర్థత పెంపొందించాల్సిన అవసరాన్ని సమావేశం గుర్తించింది. బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ సంతానోత్పత్తి మరియు ఉత్పత్తతి కేంద్రాలపై అధ్యయనం చేయాల్సిన తీరుపై చర్చించారు. ఆయా ప్రాంతాల్లో రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్మెంట్, రెవెన్యూ అధికారులు మరియు స్థానిక మత్స్యకారుల సహాయంతో గుడ్ల దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఉత్పత్తి




మీటింగ్‌లో పాల్గొన్న వారు

పెరగడానికి అనుకూల వాతావరణ పరిస్థితులు కల్పించడంపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

ఈ సమావేశానికి మొత్తం సి.ఎం.పి.ఎ. కు చెందిన 13 మంది సభ్యులు హాజరయ్యారు. సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ. నుంచి నలుగురు శాస్త్రవేత్తలు, డబ్ల్యూ డబ్ల్యూ. ఎఫ్. ఇండియా ప్రతినిధులు, ఎం.ఎస్.సి. ఇండియా ప్రతినిధి ఒకరు, తమిళనాడు ఫిషరీస్ విశ్వవిద్యాలయం నుంచి ఒకరు, తమిళనాడు ఫిషరీస్ డిపార్ట్ మెంట్ నుంచి ముగ్గురు అధికారులు, మండపం, పంబన్, దేవీ పట్టణం, కరంగాడు, తొండి సహా పలు ప్రాంతాల నుంచి 17 మంది మత్స్యకారులు హాజరయ్యారు. తదుపరి సమావేశం మార్చి 26, 2018 రోజు నిర్వహించాలని తీర్మానం చేశారు. అత్యుత్తమ చేపల నిర్వహణ ప్రణాళికలు (ఎఫ్.ఎం.పి) రూపొందించాలని నిర్ణయించారు.

## ముగింపు

ఎఫ్.ఐ.పి. కార్యకలాపాలు విస్తృతంగా జరుగుతున్నాయి. ఎం.ఎస్.సి. లో బాగంగా బ్లూ స్విమ్మింగ్ క్రాబ్స్ డేటా ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారు. ఇది నిరంతరం జరిగే కార్యక్రమం. ఇందులో భాగంగా నిలకడగా ఉత్పత్తి సాధించడం, క్రాబ్ సంతానోత్పత్తి  సామర్థ్యం మెరుగుపరచడం, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చర్యలు తీసుకోవడం కీలకమైన అంశం. పర్యావరణ పరంగా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా క్రాబ్ ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి అస్కారం ఉంది. అయితే ఈ కార్యక్రమంలో భాగంగా తీసుకునే డేటా అత్యంత ముఖ్యపాత్ర పోసిస్తుంది. ఎప్.ఐ.పి. ద్వారా జరుగుతున్న స్టడీ ద్వారా బ్లూ స్విమ్మింగ్ క్రాబ్ మీద ఆధారపడిన అన్ని వర్గాలకు మరియు పరిశ్రమలకు ఉపయోగపడుతుంది. దేశ ఆర్థిక వ్యవస్థ ప్రయోజనాలు కాపాడటంలో తనవంతు పాత్ర పోషిస్తుంది.

# సముద్ర పరిరక్షణపై సామాజిక అవగాహనా కార్యక్రమం



డాక్టర్. వినోద్ రవీంద్రన్, ఎస్.సి.ఓ, నెట్ ఫిష్ ప్రసంగం

నెట్ ఫిష్, ఎం.ఎస్. స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ (ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్) మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్ సంయుక్తంగా 2018 జనవరి జనవరి 19న సముద్ర పరిరక్షణలో భాగంగా మండపంలో అవగాహన సమావేశం నిర్వహించాయి. ఈ సామాజిక అవగాహన కార్యక్రమంలో 102 మంది మత్స్యకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మిస్టర్. శంకర్ రాజు, కమాండెంట్, (జె.జి) ఐ.సి.జి.ఎస్. మండపం, మిస్టర్. వి. విజయ్ కమాండెంట్ (జే.జి), 79 ఏ.సి.వి. స్క్వాడ్రాన్, షిరీన్ చంద్రన్, డిప్యూటీ కమాండెంట్, డాక్టర్. దివ్యభారతి, సర్జన్ లెఫ్టినెంట్, ఐ.సి.జి.ఎస్. మండపం, ఇజాక్ జయకుమార్, డిప్యూటీ డైరెక్టర్, తమిళనాడు పిషరీస్ డిపార్టమెంట్, డాక్టర్ వినోద్ ఎస్. రవీంద్రన్, ఎస్.సి.ఓ. నెట్ ఫిష్, మిస్టర్. కేవి కుమార్, ప్రాజెక్టు అసోసియేట్, ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్., మిస్టర్ సలామ్ టెక్నికల్ అసోసియేట్, ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్., గోపీనాథ్, అసిస్టెంట్ డైరెక్టర్ (పిషరీస్) మండపం, సాదిఖ్, ఇన్ స్పెక్టర్ (ఫిషరీస్) మండపం, జ్యోతిబసు, రాజ్ కుమార్ సబ్ ఇన్ స్పెక్టర్, కోస్టల్ సెక్యూరిటీ గ్రూప్ (సి.ఎస్.జి.) మండపం, మరియు తంగవేలు, ఫిషర్ మెన్ అసోసియేషన్ నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

సముద్రంలో ప్రతికూల పరిస్థితుల్లో అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు. కోస్ట్ గార్డ్ సాయం తీసుకోవాల్సిన పద్ధులలపై వివరించారు. మత్స్యకారుల బోట్లలో ఆటోమేటెడ్ ఇన్ ఫర్మేషన్ సిస్టమ్ (ఎ.ఎస్.ఐ) ఆవశ్యకత, చైనా వి.హెచ్.ఎఫ్. సెట్స్ వాడకంలో తలెత్తే సమస్యలను, పడవలో సముద్ర పరిరక్షణ పరికరాల వినియోగం, అదనపు భద్రతా మొదలుగు అంశాలపై వివరించారు. సముద్ర పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలు అనుసరించే పద్ధతులపై డెమో ద్వారా వివరించారు. సముద్ర జలాల సరిహద్దరేఖలపైనా మత్స్యకారులు తీసుకోవాల్సి జాగ్రత్తలపైనా సమాచారం ఇవ్వడం జరిగింది. హార్బర్లలో సరైన పద్ధతుల ద్వారా పారిశుధ్యం నిర్వహించడం. ఎప్పుడూ స్వఛ్ఛత ఉండేలా జాగ్రత్త పడటంపై సమావేశంలో వివరించారు. అంతేకాదు సముద్రపు జాతుల సంరక్షణ పట్ల చొరవ తీసుకోవాలని కోరారు. డాక్టర్. వినోద్ ఎస్. రవీంద్రన్ పలు అంశాలపై స్పష్టమైన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఆరోగ్యకరంగా, పారిశుధ్యం, సంరక్షణ పద్ధతుల్లో పిషింగ్ ద్వారా మత్స్యసంపద తగ్గకుండా చూడవచ్చు. ప్రమాదకరమైన పద్ధతుల కారణంగా సముద్రమట్టంలోని వృక్షజాలం మరియు జంతుజాలం అంతరించే పరిస్థితులు తలెత్తుతున్నాయి. అరుదైన సముద్ర జాతులు కూడా ప్రమాదంలో పడుతున్నాయి. ఎం.ఎస్.ఎస్.ఆర్.ఎఫ్ సంస్థకు చెందిన కేవికుమార్ మరియు సలాం దేశ వ్యాప్తంగా ఉన్న మత్స్యకారుల కోసం రూపొందించిన ఫిషర్ ఫ్రెండ్ మొబైల్ అప్లికేషన్ (ఎఫ్.ఎఫ్.ఎమ్.ఏ.) గురించి వివరించారు. మత్స్యకార కమ్యూనిటీకి ఓ



సముద్ర భద్రత పరికరాల వినియోగంపై ప్రదర్శన




కార్యక్రమం యొక్క వీక్షణ

**తీరం నుంచి మరో తీరంలో ఉన్న వారికి మధ్య సంధానంగా పనిచేస్తుంది. సింగిల్ విండో సోల్యూషన్ గా ఉపయోగపడే యాప్ ఇది.**
**గుండె సంబంధ సమస్యల తతెత్తినప్పుడు తీసుకోవాల్సిన ప్రాధమిక జాగ్రత్తలపై ప్రత్యేకంగా లెక్చర్ ఇచ్చారు నిపుణులు. కార్డియోపల్మనరీ రెసిసిటేషస్ (సి.పి.ఆర్.) గురించి మరియు ప్రాణాలు కాపాడుకునే పద్దతులపై స్టేషస్ మెడికల్ టీం ప్రత్యేకంగా వివరించింది. మత్స్యకారులు సులభంగా అర్ధం చేసుకునేందుకు వీలుగా  కార్డియోపల్మనరీ రెసిసిటేషస్ (సి.పి.ఆర్.) గురించి ప్రత్యేకంగా రూపసొందించిన వీడియోను ప్రదర్శించారు. మత్స్యకారులు వేటకు వెళ్లేటప్పుడు తమ వెంట గుండె సంబంధ సమస్యలు తలెత్తినప్పుడు తమను కాపాడుకునేందుకు సి.పి.ఆర్. కిట్లును తీసుకెళ్లేలా మండపం ఐ.సి. జి.ఎస్. వైద్యాధికారులు ప్రోత్సహించారు.**

**మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లకు వెళ్లేముందు బోటలో తమతో పాటు తీసుకెళ్లాల్సిన పరికరాలు, జాగ్రత్తలపై కరపత్రాల ద్వారా అవగాహన కల్పించడం జరిగింది.  వేట నుంచి హార్బర్ కు తిరిగివచ్చిన తర్వాత జాగ్రత్తలపైనా ముద్రించిన కరపత్రాలను వారికి కార్యక్రమం అనంతరం అందివ్వడం జరిగింది.**

# 'సుచిత్వ సాగరం' సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించే ప్రాజెక్టు

జాయ్స్ వి. థామస్, ఎస్.ఆర్. సంగీత మరియు వి.వి.అఫ్సల్
నెట్ ఫిష్ –ఎంపిఇడిఎ

ఎం.పి.ఇ.ఢి.ఏ.లోని ఓ విభాగం అయిన నెట్ ఫిష్ సుచిత్వ సాగరం పేరుతో ప్రత్యూక కార్యక్రమం చేపట్టింది. సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలిగించేందుకు ఈ ప్రోగ్రామ్ ఉద్దేశించబడింది. కేరళలోని శక్తి కులంగార, నీందకార ఫిషింగ్ హార్బర్లలో కొల్లాం బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ తో కలిసి సుయుక్తంగా ఈ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టడం జరిగింది. నదుల ద్వారా మరియు మనుషులు చేస్తున్న పనుల వల్ల సముద్రంలోకి పెద్ద ఎత్తున ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్రంలో చేరుతున్నాయి. సముద్రంలో వచ్చినచేరుతున్న ప్లాస్టిక్ డంపింగ్ కారణంగా జరుగుతున్న నష్టంపై మత్స్యకారులకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. సముద్రంలోని 50 అడుగుల లోతులో కూడా ప్లాస్టిక్ కారణంగా తలెత్తే సమస్యలను చెప్పడం జరిగింది. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లినప్పుడు ప్లాస్టిక్ వ్యర్థాల కారణంగా చాలా సమస్యతలు తలెత్తుతాయి. వీటి వల్ల వలలు దెబ్బతినడంతో పాటు..మత్స్యకారుల బోట్లు ట్రాప్ అయ్యే అవకాశాలున్నాయి.



సముద్రం నుంచి వ్యర్థాలను పోగు చేసే బ్యాగ్‌ను లాంఛ్ చేస్తున్న కేరళ మత్స్య శాఖ మంత్రి శ్రీమతి జె. మెర్సీకుట్టి అమ్మ

సముద్రంలో పేరుకపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించేందుకు కొల్లాం జిల్లాలో బోట్ ఆపరేటర్స్ అసోసియేషస్ తో నెట్ ఫిష్ చేతులు కలిపింది. ముందుగా పైలెట్ ప్రాజెక్టు కింద కేరళలోని కొల్లం వద్ద నీండకారా ఫిషింగ్ నౌకాశ్రయం వద్ద ఒక ప్లాస్టిక్ ష్రెడ్డింగ్ యూనిట్ స్థాపించడం జరిగింది. ఈ ప్రయత్నం భవిష్యత్తులో దేశ వ్యాప్తంగా విస్తరించేందుకు దిశానిర్దేశం చేస్తుంది.



మత్స్యకారుల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను కలిగి ఉన్న బ్యాగ్‌లను స్వీకరించే ప్రాజెక్టు యొక్క ప్రారంభోత్సవం

## ప్రారంభం

నెట్ ఫిష్ ముందుగా సమాచారం సేకరించింది. జాలర్లు వేటకు వెళ్లినప్పుడు తమ వలలో వచ్చిన ప్లాస్టిక్ వ్యర్థాల పరిమాణం గురించి తెలుసుకుంది. అనంతరం బోట్ ఆపరేటర్ అసోసియేషస్ సాయంతో నెట్ ఫిష్ ప్రాజెక్టు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అనంతరం దీనిపై కేరళ సుచిత్వ సాగరం మిషస్ అధికారులతో చర్చించి శకక్తికులంగార హార్బర్ లో ష్రెడ్డింగ్ యూనిట్ నెలకొల్వేందుకు ఆర్థిక, మరియు సాంకేతిక సహకారం కోరడం జరిగింది. ముఖ్యంగా ఈ సాయం అడగటం జరిగింది. శక్తికులంగారలో జులై 22, 201743వ వార్షిక సర్వసభ్య సమావేశంలో బోట్ ఆపరేటర్లు సుచిత్వ సాగరం ప్రాజెక్టు ప్రకటించారు. కేరళ మత్స్యశాఖ మాత్యులు మిసెస్. జె. మెర్సీకుట్టీ అమ్మ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.

సముద్రంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు నెట్ ఫిష్ రూపొందించిన శాంపిల్ బ్యాగ్ కూడా ఈ కార్యక్రమంలో ఇవ్వడం జరిగింది. మంత్రితో ఈ ప్రాజెక్టు గురించి చర్చించినప్పుడు ఆయన వెంటనే స్పందించారు. అంతేకాదు ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ఫిషరీస్ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇతర శాఖలను కూడా బాగస్వామ్యం చేయించే బాధ్యతలను తీసుకోవడం జరిగింది. ఇది పెద్ద ఎత్తున చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ఆగస్టు 5, 2017న మంత్రి ఈ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించారు. సముద్రంలో సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాలు తీసుకొచ్చిన బోట్లకు స్వాగతం పలకడం ద్వారా ప్రారంభించారు. ప్లాస్టిక్ సేకరించే బ్యాగులను నెట్ ఫిష్ అందించడం జరిగింది.

## ఫోకస్ ఏరియా

నీండ కారా హార్బర్ లో ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్ స్థలం కేటాయించింది. సముద్రం నుంచి సేకరించిన వ్యర్థాలను చేర్చి వాటిని వేరు చేసి రీ సైకిల్ చేయడానికి అనుకలంగా ఉండేందుకు ఈ స్థలం కేటాయించింది. దీనికి నిధులు వివిధ శాఖల నుంచి సేకరించడం జరిగింది. ష్రెడ్డింగ్ యూనిట్ ను అధికారికంగా నవంబర్ 20, 2017న నీండకార షిషరీస్ హార్బర్ వద్ద ప్రారంభించడం జరిగింది.

### ఇందులో భాగస్వామ్యం అయిన

ప్రాథమికంగా ఇందులో నెట్ ఫిష్ తో పాటు కొల్లాం బోట్ ఆపరేటస్ అసోసియేషన్ పాల్గొంది. క్రింద ఇచ్చిన వివిధ శాఖలు సైతం ఈ ప్రాజెక్టులో పాల్గొన్నాయి.

| క్ర. సంఖ్య. | శాఖ /సంస్థ | సుచిత్వ సాగరం ప్రాజెక్టులో వారి పాత్ర |
|---|---|---|
| 1 | సుచిత్వ మిషన్, కురళ | నీండకార ఫిషింగ్ హార్బర్ లో ప్లాస్టిక్ ష్రెడ్డింగ్ యూనిట్ ఏర్పాటుకు ఆర్ధక సహకారం అందించింది. ఇక ఎస్.ఏ.ఎఫ్ సభ్యులకు శిక్షణ కూడా ఇచ్చింది. |
| 2 | క్లీన్ కేరళ కంపెనీ | ష్రెడ్డింగ్ యూనిట్ ఏర్పాటుకు ముందు తర్వాత సాంకేతిక సహకారం అందించింది. |
| 3 | హార్బర్ ఇంజినీరింగ్ డిపార్ట్ మెంట్ (హెచ్.ఈ.డి.) | నీండకార ఫిషరీష్ హార్బర్ లో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ ష్రెడ్డింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ కనెక్షన్ కల్పించింది. |
| 4 | సొసైటీ ఫర్ అసిస్టెన్స్ టు ఫిషర్ మెన్ (ఎస్.ఏ.ఎఫ్), కేరళ ఫిషరీస్ డిపార్ట్ మెంట్ | ప్లాస్టిక్ ష్రెడ్డింగ్ యూనిట్ నిర్వహణ, ఉద్యోగుల నియామకం, వేతనాలు, విద్యుత్ ఖర్చులు సహా నిర్వహణ వ్యయాన్ని భరిస్తుంది. |
| 5 | కొల్లాం జిల్లా బోట్ ఆపరేటర్స్ అసోసియేషన్ | ఎ. పర్యవేక్షణ, ప్రాజెక్టు అమలు బాధ్యతలు<br>బి. సముద్రం నుంచి ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ<br>సి.. అవసరమైన స్థాయిలో మానవవనరులను అందించడం |
| 6 | నెట్ ఫిష్ –ఎం.పి.ఇ.డి.ఏ., | పర్యావరణ హితంగా ఉండే ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ బ్యాగులు అందించడం. బోట్లకు అవగాహన స్టిక్కర్లు అంటించడం. జాలర్లకు అవగాహన, శిక్షణ తరగతులు నిర్వహించడం |

### ప్రాజెక్టు అమలు

సొసైటీ ఫర్ అసిస్టెన్స్ ( ఎస్.ఏ.ఎఫ్.) ద్వారా మహిళా వర్కర్స్ ను నియమించిన ఫిషరీస్ డిపార్ట్ మెంట్ నిర్వహిస్తోంది. మొత్తం 30 మంది మహిళలు ఇందులో పనిచేస్తున్నారు. వారు బోట్ల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాల బ్యాగులను సేకరిస్తారు. వ్యర్థాలను వేరు చేసి.. మళ్లీ బ్యాగులను శుభ్రం చేసి ఎండబెడతారు.( పట్టిక చూడండి)

హార్బర్ చుట్టుపక్కల కూడా కలెక్షన్ పాయింట్లు పెట్టడం జరిగింది. హార్బర్ పరిధిలోని గ్రామాలకు చేరుకునే బోట్ల నుంచి వ్యర్థాలున్న బ్యాగులను సేకరిస్తారు. తీరప్రాంతంలోని ఇతర పంచాయితీల్లో కూడా ఈ ప్రాజెక్టులో భాగస్వామ్యం కావాలని అడగడం జరిగింది. దీని వల్ల హెచ్.ఇ.డి. ద్వారా నెలకొల్పిన ష్రెడ్డింగ్ యూనిట్ లక్ష్యం పూర్తిస్థాయిలో చేరుకోవడం జరుగుతుంది. ష్రెడ్డింగ్ యూనిట్ వద్ద ఓ కో ఆర్డినేటర్ ఉంటారు. ఇందులో పనిచేసే వర్కర్స్ కు చెత్త సేకరణ, వేరుచేయడం, రీ సైకిల్ వంటివాటిపై సమగ్రంగాశిక్షణ ఇవ్వడం జరిగింది. ఇదంతా కేరళ ఫిషరీస్ శాఖ తో పాటు, క్లీన్ కేరళ మిషన్ ఆద్వర్యంలో జరుగుతుంది.

ఈ ప్రాజెక్టులో భాగంగా పర్యావరణ హితంగా ఉండే 2వేల సాక్స్ ను సరఫరా చేయడం జరిగింది. ప్రతి భోటుకు రెండు చొప్పున ఇచ్చారు. సముద్రంలో వేట చేస్తున్న సమయంలో ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు ఉద్దేశించబడినవి. వీటి ద్వారా సుమారు 40-50కేజీల ప్లాస్టిక్ వ్యర్థాలు సేకరిస్తారు. ప్రతి రోజూ శక్తికుకులంగార హార్బర్ కు 30-40బ్యాగులు చేరుకుంటున్నాయి. యూనిట్ లో నెలకొల్పిన యంత్రాల వివరాలు ఈ కింద ఇవ్వబడ్డాయి. ( టేబుల్ నెం.2). సేకరించిన చెత్తను కూడా రీసైకిల్ చేసి వినియోగించబడుతుంది. రోడ్ల నిర్మాణంలో హెచ్.ఇ.డి.స్వయంగా రోడ్డు నిర్మాణం పనుల్లో ప్లాస్టిక్ వ్యర్థాలను వినియోగిస్తుంది.

| క్ర.సంఖ్య | పరికరం | ఉద్దేశం |
|---|---|---|
| 1 | రోజుకు టన్ను సామర్థ్యంతో పనిచేసే ష్రెడ్డింగ్ మిషన్ | చెత్తను సేకరించి వేరుచేయడం |
| 2 | పదునుపెట్టే యంత్రం | ష్రెడ్డింగ్ యంత్రాలను పదును పెట్టేందుకు ఉపయోగించేది |
| 3 | హైడ్రాలిక్ బాయిలింగ్ మిషన్ | సేకరించిన ప్లాస్టిక్ వ్యర్థాల నుంచి బాటిల్స్ ను వేరుచేస్తుంది. వీటిని రీసైకిల్ కోసం ఇతర సంస్థలకు అప్పగిస్తారు. |




1. వ్యర్థాలు ఉన్న సంచులను బోట్ల నుంచి సేకరించడం 2. వర్కర్స్ సంచులను ట్రాలీల్లో వ్యర్థాలను వేరుచేసే ప్రాంతానికి తీసుకెళ్లడం 3. వ్యర్థాలను వేరుచేయడం 4. ప్లాస్టక్ వ్యర్థాలను కడగడం 5. శుభ్రంచేసి ఎండబెట్టిన వ్యర్థాలను ష్రెడ్డింగ్ యూనిట్ వద్దకు తీసుకొస్తారు 6. ష్రెడ్డింగ్ యంత్రంలో ప్లాస్టిక్ యంత్రాల్లోకి నింపుతారు 7. ప్లాస్టిక్ పదార్థాలను ష్రెడ్డింగ్ చేస్తారు 8. ఇతర అవసరాల కోసం సాక్స్ లో దాచిపెడతారు

## భవిష్యత్తు విస్తరణ ప్రణాళికలు

ఈ ప్రాజెక్టు విస్తరించే అవకాశాలున్నాయి.ఎఫ్లూయెంట్ ట్రీట్ మెంట్ ప్లాంట్, వాషింగ్ మరియు డ్రైయింగ్ మిషన్, బోరుబావులు, ఓవర్ హెడ్ ట్యాంక్, సంప్, నాస్ ప్లాస్టిక్ వేస్ట్ డైజస్టర్ మొదలైనవి. ఈ ప్రాజెక్టు మెరుగ్గా నడిపించేందుకు విస్తరించే అవకాశం ఉంది. ఇతర తీర ప్రాంతాలకు సైతం విస్తరించాలని నిర్ణయించారు. ష్రెడ్డింగ్ యూనిట్ లక్ష్యాలను చేరుకోవడానికి ఆతర గ్రామపంచాయితీల నుంచి కూడా ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించాలని నిర్ణయించారు. ఇతర ప్రాంతాల్లో కూడా విస్తరించేందుకు ప్రత్యేక సమావేశాలు నిర్వహించడం జరిగింది. శిక్షణా కార్యక్రమాలు సైతం ఏర్పాటుచేశారు. ఈ ప్రాజెక్టు విస్తరణలో భాగంగా చుట్టుపక్కల ఉన్న అన్ని కోస్టల్ పంచాయితీ గ్రామాల నుంచి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించడం జరుగుతుంది. సముద్రంలో మొట్టమొదటిసారిగా చేపట్టిన ప్లాస్టిక్ తొలగించేందుకు చేపట్టిన ఈ ప్రాజెక్టు ఖచ్చితంగా విజయవంతం అవుతుందని విశ్వాసం కలిగింది



*నీండకారలో అధికారికంగా ప్లాస్టిక్ ష్రెడ్డింగ్ యూనిట్ కు ప్రారంభోత్సవం చేసిన కేరళ ఫిషరీష్ మంత్రి డాక్టర్.టి.ఎమ్.థామస్ ఇజాక్*

# ఎగుమతులు ప్రోత్సమించడానికి ఎం.పి.ఇ.డి.ఏ. భువనేశ్వర్, క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ నవీకరణ



మిస్టర్. కాలికేష్ నారాయణ సింగ్ దేవ్, గౌరవనీయులైన ఎంపీ మరియు ఎమ్.పి.ఇ.డి.ఎ., అథారిటీ సభ్యులు భువనేశ్వర్ లోని క్వాలటీ కంట్రోల్ ల్యాబ్ ను దేశానికి అంకితం చేశారు. డాక్టర్. ఏ.జయతిలక్, ఐఏఎస్, ఎమ్.పి.ఇ.డి.ఎ.,ఛైర్మన్ సహా పలవురు ప్రముఖులు హాజరయ్యారు.

ఒడిషా ప్రతి ఏటా సముద్ర ఆహార ఉత్పత్తుల ఎగుమతులు గణనీయంగా పెరుగుదల నమోదు చేస్తున్నాయి. రకరకాల సమస్యలు, సవాళ్ల మధ్య కూడా ఎగుమతులు పెరుగుతున్నాయి. ఒడిషా నుంచి **2011**లో రొయ్యల ఉత్పత్తితో పాటు ఎగుమతులు వేగం పెరిగింది. యాంటీబయాటిక్ లేని నాణ్యత గల రొయ్యల ఉత్పత్తి సవాలుగా మారిన సమయంలో ఎం.పి.డిఇ.ఏ. సకాలంలో సరైన చర్య తీసుకుంది. భువనేశ్వర్ లో ఉన్న తమ క్వాలటీ కంట్రోల్ ల్యాబ్ ను బలోపేతం చేసింది. ల్యాబ్ లో అదనంగా టాండమ్ మాస్ స్పెక్ట్రోమెట్రీ, లిక్విడ్ క్రోమోటోగ్రఫీ తో ఉన్న (ఎల్.ఎస్/ ఎం.ఎస్/ ఎం.ఎస్) మిషన్ అమర్చింది. ఈ ల్యాబ్ ఎస్.ఏ.బి.ఎల్., అక్రిడేషన్ తో పాటు ఇ.ఐ.సి.,అనుమతి సాధించింది. రెండు రకాల ప్రమాణాలను అవి సి.ఏ.పి., మరియు ఎస్.ఎఫ్., కలిగి ఉండడంతో ల్యాబ్ గుర్తింపు సాధించింది. వాణిజ్యపరంగా శాంపిల్స్ సేకరించడానికి అనుమతి పొందింది.

పైన చెప్పినట్టు ల్యాబ్ సిద్ధం అయిన తర్వాత భువనేశ్వర్ లోని ఎం.పి. డి.ఇ.ఏ.,క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ను పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రారంభించారు. ఫిబ్రవరి **19, 2018**తేదీన భువనేశ్వర్ లో బయ్యర్స్, సెల్లర్స్ తో సమావేశం నిర్వహించారు. ఎగుమతిదారులు, రైతులు, హెచరీ ఆపరేటర్స్, సంబంధిత శాఖల అధికారులు సహా పలువురు దీనికి హాజరయ్యారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, వాటికి సరైన పరిష్కారాలపై చర్చించారు. ముందుముందు రాష్ట్రం నుంచి ఎగుమతులు పెంచడానికి తీసుకోవాల్సిన చర్యలపై నిపుణులను ఆహ్వానించి సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది.

ఎం.పి.ఇ.డి.ఎ., ఆద్వర్యంలో నవీకరించిన క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా ఎం.పి.ఇ.డి.ఏ., ఛైర్మన్ డాక్టర్. ఏ. జయతిలక్, ఐ.ఏ.ఎస్., సమక్షంలో ప్రత్యేక ఆహ్వానితులు, అతిథుల మధ్య ఈ సమావేశం జరిగింది. ప్రారంభోత్సవ సమావేశంలో ప్రసంగించిన ఛైర్మన్ డాక్టర్. జయతిలక్ సీఫుడ్ ఎగుమతుల గురించి పలు ఆసక్తికర అంశాలు వెల్లడించారు. భారత్ తొలిసారిగా **6** బిలియన్ డాలర్ల ఎగుమతులు దాటాయన్నారు. రైతులు, ఎగుమతిదారులు నాణ్యత విషయంలో పాటించిన ప్రమాణాల వల్లే సాధ్యమైందన్నారు. పరిశ్రమ నుంచి వస్తున్న వినతుల నేపథ్యంలో అధునాతన సదుపాయాలతో, ఉత్పత్తుల్లో యాంటీ బయోటిక్స్ అవశేషాలను గుర్తించే ల్యాబ్ ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు. దేశంలో ఈ తరహా ల్యాబ్ లు కేవలం ఐదుమాత్రమే ఉన్నాయి. ఇక్కడ సదుపాయాలు మరింత పెంచుతున్నట్టు తెలిపారు. క్లోరమ్ ఫెనికల్, మరియు నైట్రజన్ పరిమాణాలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. రైతులు, ఉత్పత్తిదారులు, ఎగుమతిదారులు తీసుకొస్తున్న శాంపిల్స్ ను ఇక్కడ పరీక్షించడం జరుగుతుంది. ఉత్పత్తి మరియు ఎగుమతి కోసం ఇక్కడ అవశేషాలు లేని రా మెటీరియల్ కోసం ఈ పరీక్షలకు వస్తున్నారు.

ఒడిషా అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ మిస్టర్. గగన్ కుమార్ దాల్, ఐఏఎస్., మాట్లాడుతూ రాష్ట్రంలోని సీఫుడ్ ఎగుమతిదారులు చాలాకాలంగా ఎదురుచూస్తున్న, డిమాండ్ చేస్తున్న అధునాతన ల్యాబరేటరీ అందుబాటులోకి వచ్చిందన్నారు.



పాల్గొన్నవారి అభిప్రాయాలు

ఎం.ఎస్.ఎం.ఇ., ఒడిషా అదనపు ముఖ్య కార్యదర్శి ఎల్.ఎస్.గుప్తా మాట్లాడుతూ ల్యాబ్ ఏర్పాటు చేసినందుకు ఎం.పి.ఇ.డి.ఏ.,కు ధన్యవాదాలు తెలిపారు. ఎగుమతిదారులకు సరైన సమయంలో ఉపయోగపడేలా ఆ ల్యాబ్ అందుబాటులోకి వచ్చిందన్నారు. సీఫుడ్ ఎగుమతుల్లో ఒడిషా **20** రెట్లు వృద్ధి నమోదుచేసినట్టు తెలిపారు. **2016-17**లో రాష్ట్రం సీఫుడ్ ఎగుమతుల్లో చాంపియస్ నిలిచిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ ప్రకటించిందన్నారు. రాష్ట్రం తీసుకుంటున్న ఈ చర్యలతో ఎగుమతులు లక్ష కోట్ల రూపాయలకు చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్టు తెలిపారు.

ఎగుమతుల కోసం నాణ్యమైన ఉత్పత్తుల కోసం ఇలాంటి ప్రపంచస్థాయి అధునాతన ల్యాబ్ అవసరం ఉందన్నారు ఎం.పి.ఇ.డి.ఏ., అథారిటీ సభ్యులు, ఎంపీ అయిన మిస్టర్. కాలికేష్ నారాయణ్ సింగ్ దేవ్ తెలిపారు.



భువనేశ్వర్ లో నవీకరించిన క్వాలటీ కంట్రోల్ ల్యాబ్ ను ప్రారభించిన డాక్టర్. ఏ. జయతిలక్, ఐ.ఏ.ఎస్.ఛైర్మన్ ఎం.పి.ఇ.డి.ఏ.,

డైరెక్టర్, రిప్రజెంటింట్ సెక్రటరీ, పిషరీస్ అండ్ ఏ.ఆర్.డి., ఒడిషా ప్రభుత్వం, డాక్టర్. జె.కె. సుందరయ్, డైరెక్టర్, సి.ఐ.ఎఫ్.ఏ. భువనేశ్వర్, ఎస్.కె. జానా, ఓ.ఏ.ఎస్., డైరెక్టర్, ఎక్స్ పోర్ట్ ప్రమోషస్ అండ్ మార్కెటింగ్, ఒడిషా, బి.శ్రీకుమార్, సెక్రటరీ, ఎం.పి.ఇ.డి.ఏ., డాక్టర్. ఎం,కె. రామ్ మోహస్ జాయింట్ డైరెక్టర్ (మార్కెటింగ్), ఎం.పి.ఇ.డి.ఏ., మిస్టర్. కె.వి. ప్రేమ్ దేవ్, డిప్యూటీ డైరెక్టర్ (ఎం.పి), ఎం.పి.ఇ.డి.ఏ., మిస్టర్. కే షణ్ముఖ రావు, సి.ఇ.ఓ., ఎస్.ఏ.సి.ఎస్.ఏ.,కాకినాడ, కె.మిశ్ర, అసిస్టెంట్ డైరెక్టర్, ఇ.ఐ.ఏ., భవనేశ్వర్ సహాలు మొదలైన ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరయ్యారు. భునేశ్వర్ లోని నాయపల్లిలోని ల్యాబ్ ఎదురుగా ఉన్న ఉత్కల్ చాంబర్ ఆఫ్ కామర్స్ మరియు ఇండస్ట్రీ హాలులో ఈ సమావేశం జరిగింది.

రీజనల్ డివిజస్ భువనేశ్వర్, సబ్ రీజనల్ డివిజస్ భువనేశ్వర్, సబ్ రీజనల్ డిజవిస్ బాలసోర్ అధికారులు, ఎగుమతిదారులు, ఆక్వా రైతులు, రైతల తరపున ప్రతినిధులు, వివిధ తీర ప్రాంతాలకు చెందిన జిల్లాల నుంచి ఆక్వా ఫార్మర్స్ వెల్ఫేర్ అసోసియేషస్ సభ్యులు, హెచరీ ఆపరేటర్లు, రాష్ట్ర ఫిషరీస్ డిపార్ట్ మెంట్ నుంచి అధికారులు ఈ సమావేశానిక హాజరయ్యారు. ఈ.పి. మరియు ఎం. కూడా ఇందులో పాల్గొన్నారు.

ఎం.పి.ఇ.డి.ఏ., కార్యదర్శి మిస్టర్ బి. శ్రీకుమార్ ప్రముఖులకు, అతిథులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీకుమార్ ల్యాబ్ ప్రత్యేకతలు వివరించారు .భువనేశ్వర్ క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ఐ.ఎస్.ఓ./ఐ.ఇ.సి **17025** కింద ఎస్.ఏ.బి.ఎల్., గుర్తింపు పొందింది. అంతేకాదు ఈ ల్యాబ్ ను ఇ.ఐ.సి., ఆఫ్ ఇండియా మరియు ఐ.ఎస్.ఓ. **9001:2008** సర్టిఫైడ్ చేసిందన్నారు.

మరియు సి.ఎం.డి., మెస్సర్స్ ఫాల్కస్ మెరైస్ ఎక్స్ పోర్ట్స్, భువనేశ్వర్ మరియు, నేషనల్ వైస్ ప్రెసిడెంట్, ఎస్.ఇ.ఏ.ఐ., Mr. తారా రంజస్ పట్నాయక్

రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రైతులు వెంటనే రైతులందరూ సి.ఏ.ఏ., రిజిస్ట్రేషన్ చేసుకుని, ఎం.పి.ఇ.డి.ఏ., ఎన్ రోల్ మెంట్ చేసుకోవాలని కోరారు.

మిస్టర్. సాహూ, ఎం.పి.ఇ.డి.ఏ., అథారిటీ సభ్యులు, మిస్టర్. వి. పద్మనాభమ్, ఎస్.ఇ.ఏ.ఐ., జాతీయ అధ్యక్షులు, మిసెస్. తారా రంజన్ పట్నాయక్, ఎస్.ఇ.ఏ.ఐ., జాతీయ ఉపాధ్యక్షులు, డాక్టర్. కమలేష్ మిశ్రా, ఎస్.ఇ.ఏ.ఐ., మిస్టర్. ప్రతాప్ రంజాన్ రౌత్, ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్, రిప్రజెంటింట్ సెక్రటరీ, పిషరీస్ అండ్ ఏ.ఆర్.డి., ఈ సమావేశంలో ప్రసంగించారు. ల్యాబ్ ఇన్ ఛార్జ్ అతిథులకు పనితీరు, యంత్రాల గురించి వివరించారు.

డాక్టర్. ఎం.కె. రాంమోహన్, జాయింట్ డైరెక్టర్ (మార్కెటింగ్), ఎం.పి.ఇ.డి.ఏ., ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పారు.

## వినియోగదారులు – విక్రయదారుల సమావేశం

బయ్యర్స్- సెల్లర్స్ సమావేశానికి వచ్చి వారికి మిస్టర్. బి.శ్రీకుమార్, సెక్రటరీ, ఎం.పి.ఇ.డి.ఏ., స్వాగత పలికారు. సమావేశం ఏర్పాటు చేసిన ఉద్దేశాన్ని ఆయన వివరించారు. బయ్యర్స్ మరియు సెల్లర్స్ మధ్య ఒప్పందాలు, చర్చలు జరిపేందుకు అనువైన వాతావరణం , వేదిక ఇచ్చేందుకు మీటింగ్ ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఇది బయ్యర్స్ కు మంచి నాణ్యత గలిగిన ఉత్పత్తులు ఆక్వా రైతుల నుంచి కొనుగోలు చేసేందుకు ఉపయోగపడుతుంది. అదే సమయంలో అమ్మకం దారులకు కూడా తమ ఉత్పత్తులకు మద్దతు ధర దొరుకుతుంది. డిప్యూటీ డైరెక్టర్, రీజనల్ డివిజన్, ఎం.పి.ఇ.డి.ఏ., భునేశ్వర్ మిస్టర్.సి.మహాపాత్ర ఈ కార్యక్రమానికి సమన్వయకర్తగా వ్యవహరించారు.

ధరల్లో హెచ్చుతగ్గులు, నాణ్యతా ప్రమాణాలు, రా మెటీరియల్, ఐస్ సరఫరా మొదలైన అంశాలపై రైతులు కొన్న అనుమానాలు లేవనెత్తారు. సీనియర్ ఎగుమతిదారుడు మిస్టర్. అజయ దేశ్, ఎస్.ఇ.ఏ.ఐ., ప్రెసిడెంట్ కమలేష్ మిశ్రా సహా పలువురు నిపుణులు రైతులతో మాట్లాడి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. నిబంధనలకు అనుగుణంగా అనుమతులున్న హెచరీ నుంచి మాత్రమే పి.సి.ఆర్., పరీక్షలు చేసిన సీడ్స్ సేకరించడం, మంచి ఆహారం, మెరుగైనప నిర్వహణా పద్దతుల గురించి వివరించారు. ఉత్పత్తి సమయంలో నాణ్యమైన రసాయనాలు, యాంటీ బయోటిక్స్ లేని రొయ్యల ఉత్పత్తి సాధించాలని గుర్తుచేశారు. అసిస్టెంట్ డైరెక్టర్(ఏ.ఇ.) ఎం.పి.ఇ.డి.ఏ.,భునేశ్వర్ మిస్టర్. తంబాడ ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెప్పారు.




*మిస్టర్.ఎల్.ఎన్. గుప్తా ఐఏఎస్. అదనపు ముఖ్య కార్యదర్శి, ఎం.ఎస్.ఎం.ఇ.,డిపార్ట్ మెంట్, ఒడిషా, భవనేశ్వర్ లోని క్వాలిటీ కంట్రోల్ ల్యాబ్ ప్రారంభోత్సవం సందర్భంగా సన్మానం*

# బోటులో సష్మి గ్రేడ్ ట్యూనా చేపల నిర్వహణపై శిక్షణ




నెట్ ఫిష్ స్టేట్ కో ఆర్డినేటర్ డి గట్టింగ్ ప్రక్రియ ప్రదర్శన

'సష్మి', అంటే రా ఫిష్.,జపనీయులు సంప్రదాయంగా వంటలో వాడే రా ఫిష్ ట్యూనా. అత్యంత పాపులర్ అయిన ట్యూనా సుష్మి ఫిష్ రెడ్ మీట్ గా కూడా పిలవబడుతుంది. సష్మి మార్కెట్ లో ఎగుమతి చేయాలంటటే ఖచ్చితంగా ఫ్రెష్ గా, నీటుగా ప్యాకేజింగ్ ఉండాలి. నిర్వహణలో పలు జాగ్రత్తలు అవలింభించాలి. మంచి నాణ్యత కలిగిన ఉత్పత్తికి మార్కెట్ లో ధర కూడా అధికంగా పలుకుతుంది. ట్యూనా చేపల వేటకు వెళ్లే జాలర్లకు, బోటులో వాటిని నిర్వహించే వారికి సరైన అవగాహన ఉండాలి. సష్మి ట్యూనా చేపల ఆస్ బోర్డ్ హ్యాండ్లింగ్ మరియు, ప్రాసెసింగ్ పైనా నెట్ ఫిష్ ప్రధానంగా ఫోకస్ పెట్టింది.

జనవరి **18,** మరియు జనవరి **30, 2018** రెండు రోజుల్లో ట్యూ చేపల ఆస్ బోర్డ్ నిర్వహణ, ప్రాసెసింగ్ అంశాలపై జాలర్లకు ఎన్జీవో, డి.ఎఫ్.వై,డబ్ల్యూ.ఏ. తో కలిసి నెట్ ఫిష్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించింది. విశాఖపట్నం జిల్లా పూడిమడక గ్రామంలో ఏర్పాటు చేయడం జరిగింది. దీని ఈ ప్రాంతానికి చెందిన సుమారు **24** మంది జాలర్లు లబ్ది పొందారు. నెట్ ఫిష్ స్టేట్ కో ఆర్డినేటర్ శ్రీ. హనమంతరావు గారు సష్మి ట్యూనా చేపలను పరిశుభ్రమైన వాతావరణంలో ఉంచాలి. ముఖ్యంగా బోటులో ఉన్నప్పుడు ఎగుమతి కోసం వాటిని ఎలా నిర్వహించాలనే దానిపై వివరించారు. చేతి తొడుగులు, సుత్తి, స్పైక్, మోనోఫిలమెంట్ నైలాస్ వంటి ముఖ్యమైన ఉపకరణాలు ఉండేలా చూసుకోవాలన్నారు. స్టెయిస్ లెస్ స్టీల్ వైర్, డ్రాప్ బ్లెడ్ కత్తి, పదునుగా ఉండే మరో కత్తి, బ్రష్, కోరింగ్ టూల్ సహా పలు వస్తువులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు శిక్షణలో భాగంగా చేపలను చంపడం, స్పైకింగ్, రక్తస్రావం, డి-గిల్లింగ్, డిగ్యుటింగ్, ఐస్ బాక్స్ లో ఉంచి భద్రపరచడం వంటి అంశాలపై  అవగాహన కల్పించడం జరిగింది.



ట్యూనా చేపల వేటకు వెళ్లేవారికి అవసరమైన విషయాలపై అవగాహన కల్పించడం

# ఎగుమతి ఎగుమతి ఆధారిత ఆక్వాకల్చర్ ఫీల్డ్స్ పై జీపీఎస్ ఆధారిత డేటాబేస్ సిస్టమ్ ప్రారంభించిన ఎం.పి.ఇ.డి.ఏ.,




ఎగుమతి ఆధారిత ఆక్వా కల్చర్ సాగవుతున్న పొలాల జీపీఎస్ ఆధారిత డేటాబేస్ ను ఎం.పి.ఇ.డి.ఏ., సంస్థ విశాఖపట్నంలో జరిగిన బాగస్వామ్య సదస్సు 2018 లో దీనిని ప్రారంభించారు.

ఎం.పి.ఇ.డి.ఏ., ప్రత్యేకంగా చేపట్టిన ప్రాజెక్టు. ఎగుమతి చేస్తున్న ఆక్వా సాగు భూముల కోసం వివరాలతో కూడిన జీపీఎస్ ఆధారిత డేటాబేస్ సిస్టమ్ డెవలప్ చేసింది. రైతులతో పాటు చివరి వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించడం జరిగింది. ఈ సిస్టమ్ వల్ల రొయ్యలు, మరియు ఇతర ఎగుమతి చేపల ఉత్పత్తుల్లో నిషేధిత ఉత్పత్తులు, లేదా అవసరం లేని పదార్థాలు నుంచి కాపాడుకునే అవకాశం ఉంది.

ఈ పథకంలో భాగంగా, రొయ్యలు, షెల్ ఫిష్ మరియు ఇతర ఉత్పత్తులను ఎగుమతి చేసే ఫామ్స్ వివరాలను ఎం.పి.ఇ.డి.ఏ., నమోదు చేస్తుంది. రైతులకు ప్రత్యేకంగా కార్డులు జారీ చేయడం జరిగింది. ఈ కార్డుల్లో వారి ఫామ్ కు సంబంధించిన యూనిట్ ఐడెంటిటీ కోడ్ ఉంటుంది. దీంతో పాటు క్విక్ రెస్పాన్స్ కోడ్ కూడా ఉంటుంది. వీటితో పాటు ప్రాథమిక సమాచారం కూడా అందులో లభిస్తుంది.




ప్రేక్షకుల యొక్క వీక్షణ

ఫిబ్రవరి 25, 2018 తేదీన విశాఖపట్నంలో ఆక్వా కల్చర్ రైతులకు గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ. ఎస్. చంద్రబాబునాయుడు, విశాఖపట్నం ఎంపీ., శ్రీ కె. హరిబాబు ఇతర అతిథుల సమక్షంలో కేంద్ర వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రి శ్రీ.సురేష్ ప్రభు గారి చేతుల మీదుగా నమోదు చేసుకున్న రైతులకు ఈ కార్డులు అందజేయడం జరిగింది.



రైతులు, ఎం.పి.ఇ.డి.ఏ./ఎన్.ఏ.సి.ఎస్.ఏ., అధికారులతో డాక్టర్. ఏ. జయతిలక్, ఐ.ఏ.ఎస్., ఛైర్మన్ ఎం.పి.ఇ.డి.ఏ.,

ఎం.పి.ఇ.డి.ఏ., ఛైర్మన్ డాక్టర్. ఏ. జయతిలక్, ఐఏఎస్ మాట్లాడుతూ ఈ స్కీములో నమోదు చేసుకోవడం ద్వారా ప్రతి ఒక్క ఫామ్ లేదా హెచరీని గుర్తించడానికి ఉపయోగపడుతుంది. అంతే కాదు పథకాల గురించి వివరించడానికి సాయం అదించడానికి దోహదపడుతుంది. వినియోగదారులు కూడా తాము కొనుగోలు చేసే ఉత్పత్తుల్లో ఏమైనా అవసరం లేని, ఉండకూడని పదార్థాలు ఉంటే గుర్తించడానికి ఉపయోగపడుతుంది.




ఆక్వాకల్చర్ రైతులకు కార్డుల పంపిణీ

క్లోరో ఫినకిల్ మరియు నైట్రోజన్ వివరాలు యూనిక్ ఐడీకి అనుసంధానం చేయబడుతుంది. యూరోప్ దేశాలకు రొయ్యలను ఎగుమతిచేసే వాళ్లకు ఖచ్చితంగా పి.హెచ్.టి., సర్టిఫికెట్ ఉండాలి.

అమెరికా, యూరోప్, జపాన్ వంటి దేశాల్లో సముద్ర ఆహార ఉత్పత్తుల దిగుమతులపై ఆంక్షలు కఠినంగా ఉంటాయి.ఈ విషయంలో భారతీయ ఆక్వా మరియు చేపల ఎగుమతిదారులకు ఎదరువుతున్న సవాళ్లను అధిగమించడానికి దీర్ఘకాలిక ప్రయోజనకారిగా కార్డు విధానం పనిచేస్తుంది. నాణ్యత, నిషేధిత యాంటీ బయోటిక్స్ వంటివి మన ఉత్పత్తుల్లో లేకుండా జాగ్రత్త పడేందుకు దోహదపడుతుంది. ఉత్పత్తులకు సంబంధించిన మొత్తం సమాచారం క్యూఆర్ కోడ్ ద్వారా ప్యాకింగ్ బాక్సులపై ఉంచబడుతుంది. ఈ సిస్టమ్ లో పూర్తిగా సమాచారం ఎలక్ట్రానిక్ పద్ధతిలో అందుబాటులో ఉంటుంది. దీని ద్వారా వినియోగదారుడికి ఆక్వా ఫామ్ నుంచి దీనిని సంబంధించి సమాచారం తెలుసుకునే వీలుంటుంది.

ఎం.పి.ఇ.డి.ఎ., ఇప్పటికే 1,48,321 హెక్టార్లలో సాగువుతున్న 65,595 రొయ్యల ఫామ్స్ వివరాలు నమోదు చేసింది. వీటి సమాచారం మొత్తం అందులో నిక్షిప్తం చేసింది. మొత్తం లక్షకు పైగా ఉన్న ఫామ్స్ లో 54వేల 165 పామ్స్ ఎన్ రోల్ చేసుకున్నాయి. 1,95,994 హాక్టర్లు కవర్ అవుతున్నాయి.

ఫామ్స్ కు జారీ చేసిన ఈ కార్డులు ఐదేళ్ల పాటు లేదా ఒప్పందంలో బాగంగా విధించిన గడువు వరకు చెల్లుబాటు అవుతాయి. ఏది ముందుగా వస్తే అది అమలు అవుతుంది. ఈ కార్డు ఇంగ్లీష్ బాషలో ముద్రించబడి ఉంటుంది. సబంధిత బాష వాడుతారు.

# పర్యావరణ అనుకూల ఆక్వా సాగు, స్థిరమైన అభివృద్ధిపై శిక్షణా కార్యక్రమం



Mr. శ్రీ. పి. బ్రహ్మేశ్వరరావు, (అసిస్టెంట్ డైరెక్టర్, రీజనల్ డివిజన్ విజయవాడ)శిక్షణా కార్యక్రమంలో భాగంగా ప్రసంగం

రీజనల్ డివిజన్ ఎం.పి.డి.ఇ.ఏ., విజయవాడ ఆద్వర్యంలో "ఆక్వారంగంలో పర్యావరణహిత సాధికార మరియు అభివృద్ధి అవకాశాలు" అనే అంశంపై మూడు రోజుల శిక్షణాశిబిరం నిర్వహించింది. కృష్ణా జిల్లా నాగాయలంక మండలం కమ్మనోలు గ్రామంలో దీనిని నిర్వహించారు. జనవని **23-25, 2018** మధ్య జరిగిన ఈ శిక్షణలో భాగంగా ఆక్వారంగంలోపర్యవరణహితంగా ఉండేలా ఉత్పత్తి మరిము అభివృద్ధి అవకాశాలపై విస్తృతంగా చర్చించారు. విభిన్న సాగుపద్ధతులపై వారికి అవగాహన కల్పించారు. ఐదుగురు మహిళలు మొత్తం **20**మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కొమ్మనవోలు గ్రామ పంచాయితీ సర్పంచ్ శ్రీ.కొక్కిలిగడ్డ వెంకటాద్రి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. శిక్షణలో భాగంగా శ్రీ బి.నరసింహారావు, అసిస్టెంట్ డైరెక్టర్, శ్రీ.పి. బ్రహ్మేశ్వరరావు, అసిస్టెంట్ డైరెక్టర్ విజయవాడ రీజనల్ డివిజన్, శ్రీ వి. రత్నప్రకాశ్, ప్రాజెక్టు అసిస్టెంట్ ( ఫిషరీస్), కేవీకే కానూరు, శ్రీ. పి.సురేష్, అసిస్టెంట్ డైరెక్డర్ ఫిషరీస్ అవనిగడ్డ, శ్రీ. వెంకటరమణ, రీజనల్ కో ఆర్డినేటర్, ఎస్.ఎ.సి.ఎస్.ఏ., శ్రీ. జి. శ్రీనివాసులు, ఫీల్డ్ సూపర్ వైజర్ రీజనల్ డివిజన్ విజయవాడ సహా పలువురు అధికారులు వివిధ అంశాలపై తరగుతులు నిర్వహించారు. చెరువు నిర్వహణ, నీళ్లు, మట్టి నాణ్యత నిర్వహణ, నాణ్యమైన సీడ్ సేకరణలో జాగ్రత్తలు, రొయ్యల సాగులో ప్రోబయోటిక్స్ ఉపయోగం, బయో సెక్యూరిటీ, ఆక్వాసాగులో మెరుగైన పద్ధతులు, మరియు ఆంధ్రప్రదేశ్ లో అవకాశాలపై చర్చించారు. వీటితో పాటు యాంటీ బయోటిక్స్ వినయోగం ప్రమాదాలు, పంట చేతికి రావడానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలపైనా రైతుల సందేహాలను నివృత్తి చేశారు. రొయ్యల ఎదుగుదల పరీక్షలు, వాటికి సొకే వ్యాధుల గురించి తెలియజేయడంతో పాటు జాగ్రత్తలు వివరించారు. చివరిరోజు రైతులు తమ సందేహాలకు నిపుణుల నుంచి సమాధానాలు అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జరిగిన ముగింపు కార్యక్రమంలో శ్రీ. కొక్కిలిగడ్డ వెంకటాద్రిగారు మాట్లాడుతూ ఎం.పి.ఇ.డి.ఏ., ను అభినందించారు. ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులకు ఇవి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరైన వారికి పంచాయితీ ప్రెసిడెంట్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల తో పాటు స్టైఫండ్ అందజేయడం జరిగింది. అనంతరం అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్ శ్రీ. శ్రీనివాసులు ఓట్ ఆఫ్ ధ్యాంక్స్ చెప్పారు.

# నెల్లూరులో రైతులు ఆక్వా సాగులో సాధించిన ప్రగతి, స్థితిగతులు




*టెక్నికల్ సెషన్ సందర్భంగా Mr. శ్రీ. ఆర్చిమస్ లహరి, డిప్యూటీ డైరెక్టర్ రీజనల్ డివిజన్, విజయవాడ*

"రొయ్యలసాగు ప్రస్తుత స్తితిగతులు"పై ఎం.పి.ఇ.డి.ఏ., శాటిలైట్ సెంటర్ నెల్లూరు ఆధ్వర్యంలో జనవరి **24, 2018**తేదీన నెల్లూరు జిల్లా గంగపట్నం గ్రామంలో శ్రీ ఛాముండేశ్వరి దేవీ కళ్యాణమండపంలో రైతులతో సమావేశం నిర్వహించడం జరిగింది.

రొయ్యల సాగులో వస్తున్న ఆధునిక సాంకేతిక పద్దతులను అవలంబించడంపై అవగాహన కల్పించే ఉద్దేశంతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అదే సమయంలో దేశీయంగానూ మరియు అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ కు అనుగుణంగా ఉత్పత్తి సాధించడానికి అనుసరించాల్సిన పద్దతులపైనా చర్చించారు. గంగపట్నం గ్రామంతో పాటు చుట్టుపక్కల నుంచి సుమారు **125** మంది ప్రతినిధులు హాజరయ్యారు.

శ్రీ. ఆర్చిమస్ లహరి, డిప్యూటీ డైరెక్టర్, విజయవాడ - రీజనల్ డివిజస్ హాజరైనవారికి స్వాగతం పలికారు. దేశంలో అత్యుత్తమన నాణ్యత కలిగిన రొయ్యల ఉత్పత్తికి ఎం.పి.ఇ.డి.ఏ, తీసుకుంటున్న సేవలను ఆయన కొనియాడారు. అదే సమయంలో మరికొన్ని సూచనలు కూడా చేశారు. రొయ్యలు దిగుమతి చేసుకుంటున్న అమెరికా, యూరోప్ దేశాలు నిబంధనలను కఠినతరం చేశాయని. సాగుసమయంలోనూ, హెచరీల్లోనూ వాడే పదార్ధాలపైనా, నిర్వహణలోనూ రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వివరాలు తెలియకుండా ఎలాంటి ఫీడ్ వాడరాదని హెచ్చరించారు.



*రైతు సమావేశంలో వీక్షణ*

రైతుల సమావేశాన్ని గంగపట్నం శ్రీఛాముండేశ్వరి దేవీ ఆక్వాఫార్మర్స్ క్లబ్ అధ్యక్షుడు, మరియు సీనియర్ రొయ్యల సాగు రైతు శ్రీ.పి.హనమంతరావుగారు ప్రారంభించారు. రొయ్యల సాగులో స్థిరమైన అభివృద్ధి దిశగా అడుగులు వేయడానికి రైతులకు ఈ ల్యాబ్ ఎంతో ఉపయోగపడుతుందని ఉద్ఘాటించారు. అదే సమయంలో ల్యాబ్ నిర్వహణకు ప్రభుత్వం నుంచి ఆర్ధిక, సాంకేతిక సహాకారం అందితే నిపుణులైన ల్యాబ్ టెక్నీషియన్స్ నియమించి సమర్ధవంతంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుంది. శాంపిల్స్ ను పరీక్షించిన తర్వాత ఖచ్చితమైన నివేదికలు ఇచ్చేందుకు తోడ్పడుతుంది. అంతిమంగా రొయ్యల పరిశ్రమకుమెరుగైన ఫలితాలను ఇస్తుందన్నారు.

ఈ సందర్భంగా ఏపీ ప్రాస్ ఫార్మర్మ్ అసోసియేషస్ నెల్లూరు సెక్రటరీ శ్రీ.పి షాబీర్ ఖాస్ ను సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన యాంటీబయెటిక్ లేని రొయ్యల ఉత్పత్తిపై అవగాహన కల్పించి ప్రోత్సహించడంలో ఎం.పి.ఇ.డి.ఏ., తీసుకుంటున్న చర్యలను అభినందించారు. నాణ్యమైన రొయ్యల ఉత్పత్తిలో దేశాన్ని అగ్రస్థానంలో నిలబెట్టేందుకు చేస్తున్న ప్రయత్నంగా అభివర్ణించారు. అయితే మార్కెట్లో ధరల విషయంలో డోలాయమానం రైతులపై తీవ్రంగా ప్రభావం చూపుతుందని, ముఖ్యంగా సన్నకారు రైతులపైనే దీని ప్రభావం ఉందన్నారు. ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుని పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. బయ్యర్స్ - సెల్లర్స్ మధ్య బహిరంగ చర్చల ద్వారా సమస్యను పరిష్కరించవచ్చన్నారు.

# ఆక్వాకల్చర్ సైన్స్

ఈ సమావేశంలో సాంకేతిక అంశాలపై జరిగిన సెషన్‌లో ది అథారిటీ మెంబర్ మరియు చీఫ్ గెస్ట్ శ్రీ. ఎస్.సురేష్ రెడ్డిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన పలు అంశాలపై రైతులకు సూచనలు చేశారు. హెచరీస్ తప్పనిసరిగా బయో సెక్యూరిటీ నిబంధనల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదే సమయంలో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసిడ్యూర్( ఎస్.ఓ.పి.,) అనుసరించాలన్నారు. అప్పుడే రైతులకు నాణ్యమైన ఎగుమతి అవసరాలకు తగిన విధంగా ఉండే రొయ్యల సీడ్ అందించడం సాధ్యపడుతుందన్నారు. రైతులు కూడా మార్కెట్‌లో దొరికే సీడ్స్, ఫీడ్ ఉత్పత్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. లేదంటే భవిష్యత్తులో ఎగుమతుల సమయంలో తీవ్ర నష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎం.పి.ఇ.డి.ఎ. వద్ద నమోదు చేయించుకోవాలని (ఇప్పటికే నమోదు చేయించకపోతే) కూడా ఆయన సూచించారు. తద్వారా ఎగుమతులకోసం అవసరం అయిన యాంటీబయాటిక్/ రసాయన రహిత రొయ్యలను ఉత్పత్తి చేయడానికి మద్దతు ఇవ్వవచ్చని అన్నారు. పలు ప్రధాన దేశాలు తమ శాంప్లింగ్ శాతాన్ని పెంచిన విషయాన్ని కూడా గమనించి, రైతులు ఆక్వాకల్చర్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా మారాలని ఆయన చెప్పారు. మన దేశంలో మంచి నాణ్యత కలిగిన రొయ్యల ఉత్పత్తి మరియు ఎగుమతుల కోసం ఆక్వా-రైతులు మరియు హ్యాచరీ అసోసియేషన్‌లు కూడా తమ మద్దతుతో పాటు చొరవ కూడా చూపించాలని ఆయన మనస్ఫూర్తిగా ఆహ్వానించారు.



△ శ్రీ. పి. హనమంతరావు,గంగపట్నం శ్రీ ఛాముండేశ్వరి దేవి ఆక్వా ఫార్మర్స్ అసోసియేషన్ క్లబ్ అధ్యక్షుడు రైతుల సదస్సును ప్రారంభించారు

శ్రీ పి. బ్రహ్మేశ్వర రావు, విజయవాడ, ప్రాంతీయ డివిజన్, అసిస్టెంట్ డైరెక్టర్ ఈ అంశాన్ని అందించారు: 'భారతదేశంలో రొయ్యల ఎగుమతిపై ప్రధాన సవాళ్లు.' దిగుమతులు చేసుకుంటున్న దేశాల నుంచి తిరస్కరణలు ఎదురు కావడానికి ప్రధాన కారణాలుగా... సముద్ర ఆహార ఉత్పత్తుల భద్రతా ప్రమాణాలు లేదా యాంటీ-బయాటిక్స్ అంశాలే అని ఆయన చెప్పారు. కానీ భారతీయ రొయ్యలపై దిగుమతులు చేసుకునే పలు దేశాలు తాత్కాలికంగా సస్పెన్షన్/ నిషేధం విధించిన విషయాన్ని రైతులు గుర్తుంచుకుని, ఆ అంశంపై జాగ్రత్త పడాలని అన్నారు. అలాగే వాణిజ్య పరంగా శానిటరీ అండ్ ఫైటోశానిటరీ (SPS) అంశంపై ఎలాంటి రాజీ ఉండకూడదని చెప్పిన ఆయన, దిగుమతి చేసుకునే దేశంలోకి మానవ ఆరోగ్యంపై ప్రభావం చూపే ఎలాంటి కీటకాలు, రోగ కారకాలకు ప్రవేశం ఉండదని గుర్తు చేశారు. అందుకే రొయ్యల స్థిరమైన ఎగుమతి కోసం, ఎలాంటి రోగాలు లేని రొయ్యపిల్లలను ఎంపిక చేసుకుని, వాటిని జీవ సురక్షిత ప్రాంతంలో పెంపకం చేపట్టాలి. ఇందుకోసం ఎలాంటి హానికారక రసాయనాలు లేదా యాంటీ-బయాటిక్‌లు ఉపయోగించకూడదు మరియు వాటిని ఈ కింది ప్రామాణిత నిర్వహణ విధానాలు మరియు దిగుమతి చేసుకునే దేశం యొక్క ప్రమాణాల ఆధారంగా నిర్వహించాలి మరియు ఎగుమతి చేయాలి.

డా. పి. హరిబాబు, నెల్లూరు, ముత్తుకూర్, కాలేజ్ ఆఫ్ ఫిషరీస్, అసోసియేట్ డీన్, ప్రొఫెసర్, ఈ టెక్నికల్ సెషన్‌లో చర్చకు అధ్యక్షత వహించారు. వ్యాధి నిర్వహణ మరియు ఆక్వాకల్చర్‌లో బయో-సెక్యూరిటీపై వివరణాత్మక ఇంటరాక్టివ్ క్లాస్‌ను ఆయన ఇచ్చారు. ఇందులో విజయవంతంగా పంట అనే అంశంపై అన్ని సాంకేతిక మరియు నిర్వహణ అంశాలను చర్చించారు. పెంచబడిన రొయ్యల యొక్క సాగు నమోదు మరియు గుర్తించే స్థాయికి సంబంధించిన ప్రాముఖ్యతను శ్రీ ఆర్పిమాస్ లహరి తన ప్రెజెంటేషన్‌లో వివరించారు. అందరు రైతులు తమంతట తాము ముందుకు వచ్చి




△ శ్రీ. ససురేష్ రెడ్డి, ఎంపి.ఇ.డి.ఏ., అథారిటీ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ప్రసంగం

శ్రీ పి. శ్రీనివాస రావు, అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్, ఆర్.జి.సి.ఎ.ఎం.పి.ఇ.డి.ఎ., తన ప్రెజెంటేషన్‌లో భాగంగా, వైవిధ్యం కోసం అనేక ఎగుమతి సంబంధిత ఆక్వాకల్చర్ జీవాలను పరిచయం చేయడం కోసం ఆర్.జి.సి.ఎ. చేపట్టిన చర్యలను వివరించారు. పీతల పెంపకానికి ఉన్న అవకాశాలను కూడా వివరించిన ఆయన, స్కైలా సెరెట్టా గురించి ప్రత్యేకమైన జాతిగా తెలియచేశారు.

చివరి సెషన్‌ను శ్రీ టి. నంద కిషోర్, రీజనల్ కో-ఆర్డినేటర్, ఎస్.ఎ.సి.ఎస్.ఎ., నిర్వహించారు. ఒక సొసైటీ ఏర్పాటు అవసరం గురించి మరియు గిట్టుబాటు అయ్యే రొయ్యల సాగు గురించి ఆయన తెలియచేశారు. తమ ఫీల్డ్ మేనేజర్‌ల ద్వారా నాక్సాఅందిస్తున్న పలు పథకాలు మరియు మద్దతులను ఆయన చెప్పారు. డా. కె. గణేష్, అసిస్టెంట్ డైరెక్టర్, ఎం.పి.ఇ.డి.ఎ. శాటిలైట్ సెంటర్, నెల్లూరు ద్వారా అందించిన వోట్ ఆఫ్ థ్యాంక్స్ ద్వారా ఈ రైతుల భేటీ ముగిసింది.

# బెల్గాంలో చిక్కోడిలో పర్యావరణ అనుకూలమైన, స్థిరమైన ఆక్వాకల్చర్ సాగుపై శిక్షణ



పాల్గొన్న వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న శ్రీ విజయకుమార్ సి యారాగల్, డిప్యూటీ డైరెక్టర్, ఎం.పి.ఇ.డి.ఎ.

కర్ణాటక యొక్క బెల్గాం డిస్ట్రిక్ట్ లో ఆక్వాకల్చర్ అభివృద్ధి మరియు కార్యకలాపాలు చాలా తక్కువ దశలో ఉన్నాయి, వీటిలో కొన్ని చిన్న తరహాలోనే ఉన్నాయి.

బోల్గామ్ మూడు నదీ పరివాహక ప్రాంతాల మధ్య ఉంది. ఇక్కడ మిల్లెట్ మరియు చెరుకు పంటలు అధికంగా పండిస్తారు. చాలాకాలంగా చెరకు సాగు ఇక్కడ ప్రధాన వాణిజ్య పంటగా ఉంది. అయితే ఎక్కువగా రసాయనాలు, పురుగుల మందులు వాడకం వల్ల ఇక్కడి భూములు సారం కోల్పోయాయి. అమ్లత్వం తగ్గిపోయింది.

ఈ తరహా భూములు మరే ఇతర వ్యవసాయ పంటలకు పనికిరావు. అయితే ఆక్వాసాగుకు మాత్రం అనువుగా ఉంటుంది. ఈ నేపథ్యంలో కర్నాటకలోని బెల్గామ్ జిల్లా చిక్కోడిలో పర్యావరణ అనేకూలంగా ఉండే రొయ్యలసాగుపై శిక్షణా కార్యక్రమం , జనవరి 3-5, 2018 మధ్య నిర్వహించడం జరిగింది.

చిక్కోడి ఫిషరీస్ డిపార్టమెంట్ అపిస్టెంట్ డైరెక్టర్ ఎంపిక చేసిన 19 మంది రైతులు ఈ శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు.

డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. విజయ్ కుమార్ .సి రొయ్యల చేరువులకు స్థలం ఎంపిక, నిర్మాణం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. రిజర్వాయర్ సిస్టమ్ ఆవశ్యకత, మరియు వన్నామి రొయ్యల సాగు, హెచ్.సి.సి.ఏ.పి., తో పాటు అదనపు విలువ కలిగిన సముద్ర ఉత్పత్తుల గురించి వివరించారు.

బెల్గామ్ జిల్లా అతని తాలూకా పరిధిలోని చిక్కోడి, రాజ్ బాగ్ పరిసర ప్రాంతాల్లో ఆక్వా సాగు వివరాలు, ఇక్కడున్న అవకాశాలపై ఫిషరీస్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ. సంజయ్ అర్కరే వివరించారు. జూనియర్ టెక్నికల్ ఆపీసర్ జి.రామర్ రైతులకు అవసరమైన సలహాలు సూచేనలు ఇచ్చారు. చెరువు సిద్ధం చయడం, నిటీ నాణ్యత, అందులో వినియోగించే రకరకాల ప్రోబయోటిక్స్, సీడ్ సేకరణ, పీడ్, పీడ్ నిర్వహణ వంటి అంశాలతె సాటు సాగు విధానం గురించి సమగ్రంగా వివరించారు.

25 కిలోమీటర్ల దూరంలో ఉన్న చేపల చెరువుకు తీసుకెళ్లడం జరిగింది. అక్కడ భారతదేశంలో అధికంగా పండించే పంగాసియస్ ఉత్పత్తుల గురించి, రొయ్యల చెరువుల నిర్వహణ తీరును శిక్షణ పొందుతున్న రైతులకు తెలియజేశారు. సాగుకు అనుకూలంగా ఉండే సీబాస్, మాంగ్రూప్, మడ్ క్రాబ్, మరియు తిలాపియా వంటి వాటిపై వీడియో లఘుచిత్రం ప్రదర్శించడం జరిగింది.

ముగింపు కార్యక్రమానికి ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. జి.టి.నాయక్ మరియు సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఫిషరీస్. వసంత్ హెగ్డే హాజరయ్యారు. ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఇందులో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందించారు. దీంతో శిక్షణా కార్యక్రమం ముగించారు.

ఆక్వాకల్చర్ సైన్స్

# కార్వార్ లోని బాద్ గ్రామంలో రైతులకు "పర్యావరణ అనుకూల రొయ్యల పెంపకం" పై శిక్షణ



క్షేత్ర సందర్శనలో శిక్షణ పొందుతున్న వారి ఒక వీక్షణ

ఉత్తర కర్నాటకలోని కర్వార్ జిల్లా బాద్ గ్రామంలోని డాక్టర్. అంబేద్కర్ మాల్ హాల్ లో మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్వార్ పురపాలక సంఘం సూచనల మేరకు ఏర్పాటు చేసిన ఈ శిక్షణా కార్యక్రమానికి బాద్, నందనగడ్డ ప్రాంతాల నుంచి 20 మంది హాజరయ్యారు.

ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గం అధ్యక్షుడు శ్రీ. దేవానంద్ కనేకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంబించారు. ట్రైనింగ్ లో బాగంగా స్థల సేకరణ, చెరువు డిజైన్, నిర్మాణం, జవసంబంధ అంశాలు, సీడ్ సేకరణ, సాగుచేసే పద్ధతులు, బయో సెక్యూరిటీ తో పాటు రొయ్యల సాగు, క్రాబ్ కల్చర్, సీ బాస్ కల్చర్, టిలాపియా కలల్చర్ పై అవగాహన కల్పించారు. దీంతో పాటు ఆర్థికసాయం, ప్రభుత్వ పథకాల గురించి వవరించారు. జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ శ్రీ. ఎం. శిరోద్కర్, ఎం.పి.ఇ.డి.ఎ., డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. విజయ్ కుమార్ యాలిగర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. వెంకట్రామ్ హెగ్డే, ఏ.ఎఫ్.డి.ఏ., శ్రీ. శ్రీపాద్ కుల్ కర్ణి, ఫిషరీతస్ శాఖ అధికారులు ఇందులో పాల్గొన్నారు.



స్టైఫండ్ మరియు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం

జనవరి 18న ఫీల్డ్ విజిట్ ఏర్పాటు చేశారు. కనాస్ గిరి, కద్వాడ్, మడిబాగ్ గ్రామాల్లో రొయ్యల సాగు క్షేత్రాలకు తీసుకెళ్లి రైతులతో సమావేశం ఏర్పాటు చేయడం ద్వారా సాగు పద్ధుతులు, నిర్వహణ, సాంకేతిక అంశాలపై శిక్షణ పొందుతున్న వారికి అవగాహన కల్పించడం జరిగింది.

పురపాలక సంఘం ఉపాధ్యక్షురాలు మిస్. లీలాబాయ్ థానేకర్ జనవరి 19న జరిగిన శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు.ఎస్సీ\ఎస్టీల కోసం వారివద్దకే వచ్చిన శిక్షణ ఇవ్వడం అభినందించదగ్గ విషయం అన్నారు. ఎం.పి.ఇ.డి.ఏ., తీసుకుంటున్న చొరదవను అమె కొనియాడారు. శిక్షణ పొందినవారంతా కూడా నొప్పైటీగా ఏర్పడి ఆక్వా సాగు చేపట్టాలని సూచించారు. ఎం.పి.ఇ.డి.ఏ., డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. విజయ్ కుమార్ కూడా వారికి అన్నిరకాలుగా సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

రైతుల తరపున ఎం.పి.ఇ.డి.ఏ.,కు శ్రీ. విజయ్ మరియు మిస్. రూప హల్సవర్ ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ ద్వారా రైతులకు ఆక్వాసాగులో సరికొత్త పద్ధతులు, సాంకేతిక అంశాలపై అవగాహన పెరిగిందన్నారు. ముగింపు సభలో శిక్షఫ పొందినవారికి సర్టిఫికెట్లు, స్టైఫండ్ అందజేశారు. ఎం.పి.ఇ.డి.ఏ., జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ ఎ.ఎస్. శిరోద్కర్ ఓట్ ఆఫ్ థ్యాంక్స్ తో కార్యక్రమం ముగిసింది.

# సాగు బెల్గావిలోని అథని రైతులకు స్థిరమైన ఆక్వాకల్చర్ సదుపాయాలు



చేపల పెంపకం

కర్ణాటకలోని బెలగివి జిల్లాలో సారవంతమైన, తక్కువ సెలైన్ భూమికి ప్రసిద్ధి చెందింది, ఇక్కడ ఎన్నో నీటి వనరులు అందుబాటులో ఉన్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని, చేపల పెంపకం ప్రోత్సహించాలని నిర్ణయించారు. ఇందులో బాగంగా చిక్కోడి ఫిషరీస్ డిపార్ట్మెంట్ రైతుల కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించాలని కోరింది.

కవారి వినతి మేరకు ఎం.పి.ఇ.డి.ఏ., కార్వార్ సబ్ డివిజన్ ప్రత్యేకంగా అథాని గ్రామంలో రైతుల కోసం పర్యావరణ అనుకూల సుస్థిర ఆక్వాకల్చర్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసింది.



శిక్షణ పొందుతున్న వారి ఒక వీక్షణ

ఎమ్.ఐ.సి.ఇ., కంప్యూటర్ ఇస్ స్టిట్యూట్ హాలులో ఫిబ్రవరి 15-17మధ్య మూడురోజుల శిక్షణా కార్యక్రమం జరిగింది.

ఎం.పి.ఇ.డి.ఏ., జూనియర్ టెక్ని కల్ అధికారులు, రాష్ట్ర పిషరీస్ డిపార్ట్ మెంట్ చిక్కోడి అధికారులు సంయుక్తంగా నిర్వహించిన ఈ శిక్షణ తరగతుల్లో సీడ్ ఎంపిక, సేకరణ, నీటి నాణ్యత, ఫీడ్ నిర్వహణ, రొయ్యల సాగు, సాగులో విభిన్న పద్ధతులపైనా, టిలాపియా, మడ్ క్రాబ్, సీ బాస్, క్రాబ్ కల్చర్ పైనా శిక్షణ ఇవ్వడం జరిగింది. తిలాపియా, సీబాస్, మాంగ్రూప్, మడ్ క్రాబ్ సహా పలు ఉత్పత్తుల సాగుకు సంబంధించిన వీడియో చిత్రాలను ప్రదర్శించారు.



శ్రీ.సంజయ్ ఆర్కెరి (ఏ.ఎఫ్.డి.ఓ., చికోడి ఫిషరీస్ డిపార్ట్ మెంట్) శిక్షణ పొందినవారికి సర్టిఫిరెట్లు, స్టైఫండ్ అందజేశారు

భారతీయ ప్రధాన కార్ప్ మరియు భారతదేశంలో అన్యదేశ జాతుల యొక్క ఫార్మ్ ఆపరేషస్ గురించి ట్రైనీలు చెప్పిన చోట చేపల పెంపకానికి మరియు రిజర్వాయర్ కు ఒక సందర్శన ఏర్పాటు చేయబడింది.

భారతదేశంలో అత్యధికంగా సాగవుతున్న జాతుల గురించి పీల్డ్ విజిట్ ద్వారా తెలియజేయడం జరిగింది. సాగు పద్ధతులు, నిర్వహణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఫిషరీస్ డిపార్ట్ మెంట్, చిక్కోడి డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. సంజయ్ ఆర్కెరి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. శ్రీ. సురేష్ పాండవతో పాటు పలువురు ఈ కార్యక్రమంలో పాల్గొని ఎం.పి.డి.ఇ.ఏ.చ చోరవను ప్రసంశించారు. శిక్షణా కార్యక్రమాల ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. అనంతరం ఈ శిక్షణలో పాల్గొన్న 17 మంది రైతులకు జూనియర్ టెక్ని కల్ అధికారి శ్రీ. ఎస్.ఎమ్. శిరోద్కర్ సర్టిఫికెట్లు, స్టైఫండ్ అందజేశారు. ఎం.పి.ఇ.డి.ఏ., అధికారులు ఓట్ ఆఫ్ థ్యాంక్స్ పలికారు.

# రొయ్యలసాగులో బి.ఎమ్.పి., ఆక్వాలో విభిన్న జాతుల సాగుకు అవకాశాలు, విస్తరణ అంశాలపై శిక్షణ



రైతుల యొక్క ఒక వీక్షణ

రొయ్యల సాగు విస్తరణలో బాగంగా ఆధునిక సాంకేతిక పద్ధతులపై ఎం.పి.ఇ.డి.ఏ., రీజనల్ డివిజన్ ఆద్వర్యంలో ఖర్నాసి చుట్టుపక్కల ఉండే ఎస్సీ\ఎస్టీ రైతుల కోసం ప్రత్యేకంగా మూడు రోజుల శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆక్వాసాగులో బి.ఎం.పి., మరియు ఆక్వాసాగు విస్తరణ వంటి అంశాలపై కేంద్రపార జిల్లా ఖార్నాసి గ్రామంలోని రెడ్ క్రాస్ సొసైటీ హాల్ లో 2018 ఫిబ్రవరి 6 నుంచి 8 వరకు శిక్షణ కార్యక్రమం జరిగింది.



తరగతి నిర్వహిస్తున్న శ్రీ ఎస్. దుర్గారావు, ఎఫ్ఎస్ మరియు రైతుల వీక్షణ

డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. యు.సి. మహాపాత్రో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆక్వాసాగులో వస్తున్న ఆధునిక పద్ధతులను అనుసరించి ఎగుమతులకు అనుకూలమైన ఉత్పత్తిని సాధించాలని సూచించారు.

శిక్షణ తీసుకున్న వారికి ఆక్వా సాగులోని విభిన్న పద్ధతులు, వస్తున్న మార్పులపై అవగాహన కల్పించారు. ఎం.పి.డి.ఇ.ఏ., స్కీములు, అందిస్తున్న సేవలను తెలియజేశారు. టైగర్, విన్నామి రొయ్యల సాగు మెళకువలతో పాటు యాంటీ బయోటిక్స్ వల్ల తలెత్తే సమస్యలపై మొదటి రోజు అర్ధమయ్యేలా వివరించారు.

అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ.నరేష్ తంబాడ శిక్షణ తీసుకుంటున్నవారికి పలు అంశాలపై అవగాహన కల్పించారు. రొయ్యలసాగుకు స్థలం గుర్తించడం, చెరువు నిర్మాణం, ఎం.పి.ఇ.డి.ఏలో నమోదు చేయించుకోవడం, ఆర్ధికపరమైన అంశాలపైనా వివరించారు.

చెరువు సిద్ధం చేసుకోవడం, నీటి నాణ్యత నిర్వహణ, మట్టి నిర్వహణ, ఫీడ్ మరియు ఫీడ్ మేనేజ్ మెంట్, సీడ్ సెలక్షన్, ముఖ్యంగా పీసీఆర్ స్క్రినింగ్ అయిన వాటినే సేకరించే పద్ధతులు, వ్యాధులు, నివారణ, బయో సెక్యూరిటీ ప్రమాణాలు వంటివాటిపై ఫీల్డ్ సూపర్ వైజర్ ఎస్. దుర్గారావు సాగులో ఉండే మెళుకవలు వివరించారు. దీంతో పాటు మడ్ క్రాబ్ కల్చర్, టిలాపియా కల్చర్ విస్తరణకు గల అవకాశాలను వివరించారు. బెటర్ మేనేజ్ మెంట్ ప్రాక్టీసెస్ ఫర్ సస్టేయినబుల్ ఆక్వాకల్చర్ పుస్తకాలను శిక్షణ పొందుతున్న రైతులకు అందజేశారు. నిషేదిత యాంటీబయోటిక్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు వివరిస్తూ బ్రోచర్ అందజేశారు. చెరువుడేటా రికార్డు పుస్తకాలు కూడా ఇవ్వడం జరిగింది.

కేంద్రపారా ఫిషరీస్ డిపార్ట్మెంట్ అడిషనల్ అసిస్టెంట్ ఆఫీసర్ శ్రీ. సీతానాథ్ బెహరా వీడ్కోలుసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలు, ఆక్వాసాగు రైతులకు అందిస్తున్న ప్రోత్సాహకాలను ఆయన వివరించారు. ఇదే సభలో యన చేతుల మీదుగా శిక్షణ పొందినవారికి సర్టిఫికెట్లు మరియు స్టైఫండ్ అందజేశారు.

శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసిన ఎం.పి.ఇ.డి.ఏ., కు రైతుల తరపున మాట్లాడిన నారాయణ్ హల్దార్ ధన్యవాదాలు తెలిపారు. మొత్తం 20 మంది ఎస్సీ| ఎస్టీ రైతులు ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎం.పి.ఇ.డి.ఏ., మత్స్యశాఖ అధికారులతో రైతులు నేరుగా మాట్లాడి సందేహాలకు తీర్చుకోవడానికి, సాంకేతిక అంశాలపై సలహాలు, సూచనలు తీసుకోవడానికి ప్రత్యేకంగా సెషన్ నిర్వహించడం జరిగింది.

భువనేశ్వర్ రీజనల్ డివిజన్ లాస్కార్ శ్రీ. సరేష్ మహంతి ఓట్ ఆప్ థ్యాంక్స్ తో ఈ కార్యక్రమం ముగిసింది.

# అతిగా చేపల వేట కారణంగా ప్రపంచవ్యాప్తంగా తగ్గుతున్న ఉత్పత్తి : ఎఫ్.ఎ.ఒ.,

సముద్ర జలాలతో పాటు ఇన్ లాండ్ వాటర్ లో కూడా ఉత్పత్తి పెరుగుదల నిలిచిపోయింది. ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి సగటు తగ్గుతోంది. అతిగా చేపల వేట ఇందుకు ప్రధాన కారణమని ఫుడ్ మరియు అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ ( ఎఫ్.ఎ.ఒ.,) నివేదిక తెలిపింది. చేపల ఉత్పత్తి 2025 వరకు కేవలం 1శాతం మాత్రమే వృద్ధి నమోదు చేస్తుందని ఫిబ్రవరి నివేదికలో సంస్థ అంచనా వేసింది. భవిష్యత్తులో చేపల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయే ప్రమాదం ఉంది. దీనివల్ల ఉత్పత్తిదారులపై తీవ్రంగా ప్రబావం పడుతుందంటున్నారు. జాలర్ల జీవన ప్రమాణాలపై ఇది నేరుగా ప్రభావం చూపే వారి జీవితాలను ఆందోళనలో పడేస్తుందన్న భయాలు వ్యక్తం చేసింది. సముద్ర ఉత్పత్తులు ఆక్వా సాగు ఆహారం, పోషకాలు, ఆదాయంతో పాటు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది జీవనోపాధిలో ప్రముఖపాత్ర పోషిస్తుంది. తీరప్రాంతమున్న భారతదేశంలో లక్షలమందికి ఇదే ప్రధాన ఆదాయ వనరుగా ఉంది.

ప్రపంచవ్యాప్తంగా 2014లో 93.4 మిలియన్ టన్నుల చేపల ఉత్పత్తి సాధించడం జరిగింది. ఇందులో 81.5 మిలియన్ టన్నులు సముద్రం నుంచి సేకరించగా, 11.9 మిలియన్ టన్నుల ఇన్ ల్యాండ్ వాటర్ ఉత్పత్తి ఉంది.

2014లో ప్రపంచవ్యాప్తంగా 4.6 మిలియన్ చేపల బోట్లు ఉన్నట్టు నివేదికలున్నాయి. 2012లో ఉన్న సంఖ్యకు ఇది దాదాపు సమానం. ఆసియా దేశాల్లోనే అత్యధికంగా బోట్లున్నాయి. 35 లక్షల బోట్లు అంటే ప్రపంచవ్యాప్తంగా మొత్తం బోట్లలో 75శాతం ఆసియా దేశాల్లోనే ఉన్నాయి. ఎఫ్.ఏ.ఓ., రిపోర్ట్ ప్రకారం 1950 నుంచి ప్రపంచవ్యాప్తంగా 1988 వరకు 78 మిలియన్ టన్నుల వరకు యాంకోవిట పెరుగుదల లేదు. చేపల ఉత్పత్తి సమంగా ఉండేది. కొన్ని కారణాలతో ఉత్పత్తిలో గణనీయమైన మార్పులు కనిపించాయి. సోవియెట్ యూనియన్ రద్దు అయిన తరవాత సుదూర తీరాల్లో చేపల వేట తగ్గిపోయింది.

2003 నుంచి 2009 మధ్య మొత్తం చేపల ఉత్పత్తి నిలకడగా కనిపించింది. 1 శాతం మించి ఎప్పుడూ పెరగలేదు. మార్పులు కనిపించలేదు. ఆ తర్వాత ఏడాది నుంచి అంటే 2010 నుంచి క్రమంగా వృద్ధి నమోదు చేస్తూ వచ్చింది. 2014లో అత్యధికంగా ఉత్పత్తి సాధించి రికార్డు నమోదు చేసింది. మొత్తం ప్రపంచవ్యాప్తంగా సాధించిన ఉత్పత్తి 78.4 మిలియన్ టన్నులకు చేరింది.




-www.financialexpress.com

# వినియోగదారుల గురించి నేరుగా తెలుసుకునేందుకు జాలర్ల కోసం ప్రత్యేక యాప్

మధ్యదళారులు ప్రమేయం లేకుండా పట్టిన చేపలు ఆహార ఉత్పత్తులను ఆన్ లైన్ లో విక్రయించుకునేందుకు సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ఓ మల్టీ వెండర్ ఈ-కామర్స్ వెబ్ సైట్ మరియు మొబైల్ యాప్ తో రూపొందించింది.

ది మెరైన్ ఫిష్ సేల్ యాప్ ను సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ.,కి చెందిన నేషనల్ ఇన్నోవేషన్స్ ఆన్ క్లైమేట్ రెసిలెంట్ అగ్రికల్చర్ ( ఎస్.ఐ.సి.ఆర్.ఏ.,)ప్రాజెక్టు కింది చేపట్టారు. తీరంప్రాంతంలోని ప్రజల ఆదాయం పెంచేందుకు ఇది ఉద్దేశించబడింది.




ప్రాధమికంగా ఈ సర్వీసులను ఎర్నాకులం జిల్లాలో ప్రారంభించారు. తర్వాత ఇతర ప్రాంతాలకు విస్తరించారు. (ఎస్.ఐ.సి.ఆర్.ఏ.,) శ్రీ. పి.యు. జకారియా ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ ఆధ్వర్యంలో ప్రాజెక్టు విజయవంతంగా నిర్వహిస్తున్నారు. ఇందులో క్యాష్ ఆన్ డెలవరీ మాత్రమే ఉంటుంది. దీంతో వారికే లాభాలు నేరుగా అందుతాయి. రైతులు, జాలర్లు నేరుగా విక్రయాలు జరుపుతారు. ఇందులో మధ్యవర్తులు ప్రమేయం అసలుండదు. సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ.,రైతులకు, మధ్యవర్తులకు మధ్య అనుసంధానంగా ఉంటుంది. సాంకేతికంగా నిర్వహణ బాధ్యతలు చూసుకుంటోందని జకారియా అన్నారు.

ఆన్ లైన్ ద్వారా ఇక్కడ విక్రయించాలనుకునే రైతులు, జాలర్లు సెల్ఫ్ హెల్ప్ గ్రూపులుగా ఏర్పడి ఇందులో రిజిస్టర్ చేసుకోవాలి. ఎస్.హెచ్.జిలుగా ఏర్పడిన చేపల ఉత్పత్తిదారులు ఎవరైనా ఇందులో రిజిస్టర్ చేసుకుని తమవద్ద ఉన్న చేపల స్టాకు వివరాలు ఇందులో అప్ డేట్ చేసుకోవచ్చన్నారు. ముందుగా చేపల రైతులకు, జాలర్లకు ఆన్ లైన్ వెబ్ సైట్, యాప్ పై శిక్షణ ఇచ్చిన తర్వాత వారికి వాటిపై సంపూర్ణ అవగాహన వచ్చిన తర్వాతే విక్రయాలు అనుమతించినట్టు అధికారి జకారియా తెలిపారు.

ఎస్.ఐ.సి.ఆర్.ఏ., ప్రాజెక్టు రీసెర్చ్ అసోసియేట్ శ్రీ. రోజిత్ గిరీంద్రన్ ఈ వెబ్ సైట్ మరియు యాప్ ను రూపొందించారు. ఇందులో నమోదు చేసుకునే విక్రయదారులు అయిన రైతులు, జాలర్లకు ప్రత్యేకమైన లాగిన్ ఐడీ ఆధారాలు

ఇవ్వడం జరుగుతందని గిరీంద్రన్ తెలిపారు. వీటి ద్వారా పేజీలో తమ సమాచారం ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకోవడానికి వీలుపడుతుందన్నారు. రెండు వారాల్లో వెబ్ సైట్, యాప్ ద్వారా అమ్మకాలు మొదలవుతాయన్నారు.

- www.thehindubusinessline.com

# ఓపెన్ సీ కేజ్ సాగుపై 5వేల మందికి శిక్షణ ఇవ్వనున్న సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ.,

బ్లూ రివల్యూషన్ లో భాగంగా సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ (సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ.,) బారత సముద్ర జలాల్లో ఓపెన్ సీ కేజ్ సాగు ప్రోత్సహిందుకు స్పెషల్

ప్రాజెక్టు చేపట్టింది. ఇప్పటికే సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ., మొదటిదశలో జాలర్లకు శిక్షణకార్యక్రమాలు మొదలుపెట్టింది. దేశవ్యాప్తంగా ఉన్న తీరప్రాంత రాష్ట్రాల్లో ఓపెన్ సీ కేజ్ పార్మింగ్ ప్రోత్సహించనుంది. సముద్రంలో చేపల ఉత్పత్తి సగటు తగ్గిపోతుంది. ఈ నేపథ్యంలో ఇది ప్రత్యామ్నాయంగా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా 5000 మంది మత్స్యకారులకు శిక్షణ ఇస్తున్నారు. దీని కోసం నేషనల్ ఫిషరీస్ డెవలప్ మెంట్ బోర్డ్ కోటి రూపాయల నిధులు సమకూర్చింది.

సాధారణ చేపల చెరువుల్లో వస్తున్న ఉత్పత్తితో పోల్చితే ఓపెన్ కేజ్ ఫార్మింగ్ టెక్నాలజీ ద్వారా 70 రెట్ల అదనపు ఉత్పత్తి సాధించినట్టు రుజువైందని సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ., డైరెక్టర్ శ్రీ. ఏ. గోపాల క్రిష్ణన్ తెలిపారు. సంప్రదాయ పద్ధతుల్లో సముద్రం నుంచి సగటున 0.5 కేజీ\ m3(5000 కేజీలు| హెక్టార్) ఉంటే కేజ్ ఫార్మింగ్ ద్వారా 35 కేజీలు|m3 ఉత్పత్తి సాధించినట్టు తెలిపారు.

కేజ్ ఫార్మింగ్ కు సీడ్ కొరత ఉందంటూ వచ్చిన వార్తలపై ఆయన వివరణ ఇచ్చారు. సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ., ఇప్పటికే సీడ్ బ్యాంక్ రూపొందిస్తుందని.. ఎన్.ఎఫ్.డి.బి., ఇచ్చిన 9 కోట్ల రూపాయల ఆర్థిక సాయంతో సీడ్ బ్యాంకు అభివృద్ధి చేసినట్టు తెలిపారు.

ఫిషరీస్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ. మహేష్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభించారు. సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ., సాంకేతిక సహకారంతో స్టేట్ ఫిషరీస్ డిపార్ట్ మెంట్ కూడా కేజ్ ఫిష్ పార్మింగ్ ను విజయవంతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసిందని మహేష్ తెలిపారు.

సి.ఎమ్.ఎఫ్.ఆర్.ఐ., మారికల్చర్ డివిజన్ శిక్షణా కార్యక్రమాలను పర్యవేక్షిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ ను అందుకోవడంలో 2030 నాటికి సీకేజ్ ఫార్మింగ్ ప్రముఖపాత్ర పోషించబోతుందని డివిజన్ ముఖ్యఅధికారిణి ఇమెల్డా జోసఫ్ అభిప్రాయపడ్డారు. చేపల ఆహార ఉత్పత్తులకు అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 57శాతం, అభివృద్ధి చెందిన దేశాల్లో 4శాతం వినియోగం పెరుగుతుందన్నారు.

జాతుల్లో ముఖ్యంగా కోబిస్, సీ బాస్, గ్రూపర్స్, స్నాపర్స్, ముల్లెట్, లాబస్టర్ మరియు పెరల్ స్పాట్ వంటివి సముద్రంలోని సీ కేజ్ సాగులో అత్యంత అనుకూలంగా ఉంటాయి. కేంద్రం నుంచి మారికల్చర్ విధానం అమల్లోకి వస్తే పెంపకంలో అనూహ్య పెరుగుదల కనిపిస్తుంది, త్వరలోనే విధానం అమల్లోకి వస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు.




*- www.thehindubusinessline.com*

# ఒడిషా రైతులను ఆకర్షిస్తున్న టిలాపియా చేప



ఒడిషాలో ప్రస్తుతం జన్యుపరంగా అభివృద్ధి చేసిన టిలాపియా (జి.ఐ.ఎఫ్.టి.) రకం చేప రైతులు అధికంగా సాగుచేస్తున్నారు. స్వచ్ఛమైన నీటిలో పెరిగే ఈ చేప రైతులకు మంచి ఆదాయం తీసుకొస్తుంది. దీంతో ఎక్కువమంది రైతులు టిలాపియా సాగుపై ఆసక్తిచూపుతున్నారు.

వరల్డ్ ఫిష్ ఆర్గనైజేషన్ సంస్థ సాంకేతిక సాయంతో ఒడిషా ఫిషరీస్ డిపార్ట్ మెంట్ రాష్ట్రంలో టిలాపియా చేపల సాగును ప్రోత్సహించేందుకు ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. చేపల ఉత్పత్తి పెంచడంతో పాటు, రైతుల ఆదాయం రెట్టింపు చేయడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు చేపట్టడం జరిగింది. అంతేకాదు లక్ష్యాలకు అనుగుణంగా ప్రాజెక్టు ఫలితాలను ఇస్తున్నట్టు అధికారులు గుర్తించారు.

ఐదునెలల క్రితం ప్రాజెక్టు ప్రారంభించారు. కటక్ జిల్లాలోని నిచ్చింతకోయిలి వద్ద పైలెట్ ప్రాజెక్టు కింద దీనిని చేపట్టారు. ఇషాని బరంపురం గ్రామంలోని నిచ్చింతకొయిలిలో ఇద్దరు రైతులను ఎంపిక చేసి సుమారు ఏకరంలో ఉన్న చేపల చెరువులతో టిలాపియి చేపల సాగుచేయించడం జరిగింది.

రైతులకు 0.14 కిలోగ్రాములున్న సీడ్ చేపలను ఇచ్చి 5 నెలల గడువు ఇవ్వడం జరిగింది. ఈ ఐదు నెలల్లో చేప 850 గ్రామాలు బరువు పెరిగింది. ఇద్దరు రైతులకు భారీగా దాయం సమకూరినట్టు వరల్డ్ ఫిష్ సంస్థ అధికారి త్రిలోచన్ స్వెయిన్ తెలిపారు.

ఈ ఇద్దరు రైతులు విజయవంతంగా టిలాపియి చేపల సాగు చేసి అధిక ఆదాయం పొందడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఏడు జిల్లాల్లో మరో 30 మంది రైతులు సాగు చేసేందుకు ముందుకొచ్చారు. టిలాపియ చేపల సాగు సులభంగా ఉంటుంది. తక్కువ సమయంలో అధికస్థాయిలో పంట చేతికొస్తుంది. పెట్టుబడి కూడా చాలా తక్కువ అంటున్నారు అధికారులు. వ్యాధులను తట్టుకునే శక్తి కూడా అధికంగా ఉండడంతో సహజంగానే చేపట పంటలో రిస్కు తక్కువగా ఉంటుంది.

ప్రతి ఎకరానికి సుమారు 3000 కిలోగ్రాముల టిలాపియా చేపల దిగుబడి వస్తుంది. ఎకరానికి రైతు సుమారు ఒక లక్ష 80వేల రూపాయల పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. పంట అమ్మితే సుమారు రూ.3 లక్షలు దాకా ఆదాయం వస్తుంది. అంటే ఎకరానికి లక్ష 20వేల రూపాయల లాభం ఉంటుంది. పైగా ఇది నాలుగైదు నెలల్లోనే చేతికొస్తుంది. అంటే రెండుసార్లు పంట వేసుకునే వెసులుబాటు ఉంటుందని ప్రాజెక్టు మేనేజర్ మిస్టర్. అరుణ్ పడియార్ తెలిపారు.

ప్రస్తుత సాగు చేస్తున్న చేపల రకంతో పోల్చితే టిలాపియా చేపల సాగుతో రైతులకు అధిక ఆదాయం కనిపిస్తుంది. ఇందులో ఉండే పోషక పదార్థాల కారణంగా వినియోగదారులు కూడా అధికంగా కొనుగోలుచేయడానికి ఆసక్తిచూపుతున్నారు. జ్యూసీగా ఉండడంతో పాటు ఒక్కటే బొక్క ఉండడంతో డిమాండ్ పెరిగింది. దీనికున్న ప్రత్యేకతల నేపథ్యంలో అధికంగా సాగుచేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నాం. టిలాపియా సాగు ద్వారా వస్తున్న లాభాలు రైతులను కూడా ఆకర్షిస్తున్నాయని ప్రాజెక్టు మేనేజర్ పడియార్ తెలిపారు.

*- www.thehindubusinessline.com*

# ఫిష్ డ్రైయర్స్ పంపిణీ కోసం త్రైపాక్షిక ఒప్పందం



కేసర గోడ్ తో పాటు మష్రూమ్ సాగుదారుల్లైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది.

ఐకార్ – సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ పిషరీస్ టెక్నాలజీ( ఐ.సి.ఏ.ఆర్. సి.ఐ.ఎఫ్. టి.,) , కృషి విజ్ఞాన కేంద్రం(కె.వి.కె.), ఐకార్- సెంట్రల్ ప్లాంటేషన్క్రాప్స్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ – కేసర గోడ్ తో పాటు మష్రూమ్ సాగుదారుల్లైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా ఫిబ్రవరి 1, 2018 తేదీన ఐ కార్ – సి.ఐ.ఎఫ్.టి. కేసరగోడ్ లోని పుట్టగొడుగుల పెంపకందారుల్లైన సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు 10 కేజీ సామర్థ్యమున్న ఎలక్ట్రికల్ డ్రయ్యర్స్ ను అందజేయడం జరుగుతుంది.

చేపలతో పాటు ఇతర అనుబంధ సాగు ఉత్పత్తులను భద్రపరచడానికి, మరియు వాటికి అదనపు విలువను పెంచడంలోనూ డ్రయ్యర్స్ ఉపయోగపడతాయి. త్రిచూర్ లోని  కేరళ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్ లర్ డాక్టర్. ఆర్. చంద్రబాబు, డాక్టర్. సి.ఎస్.రవిశంకర్, డైరెక్టర్ ఐకార్సి.ఐ.ఎఫ్.టి., కొచ్చిన్, డాక్టర్ సుశీల మథ్యూ, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు బయోకెమిస్ట్రీ అండ్ న్యూట్రిషన్ డివిజన్ హెడ్., ఐకార్ – సి.ఐ.ఎఫ్.టి.,కొచ్చిన్. డాక్టర్ మనోజ్ పి సామ్యూల్, ప్రిన్సిపల్ సైంటిస్ట్ మరియు ఇంజినీరింగ్ డివిజన్ హెడ్., ఐకార్.సి.ఐ.ఎఫ్.టి., కొచ్చిన్, డాక్టర్. టిఎస్. మనోజ్ కుమార్, ప్రిన్సిపల్ సైంటిస్ట్, కే.వి.కె., ఐకార్ సి.పి.సి.ఆర్.ఐ.,కేసర్ గోడ్ మరియు మిస్టర్ పాండురంగ, పుట్టగోగడుగుల పెంపకం దారులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్, కేసరగోడ్ సమక్షంలో ఒప్పందం జరిగింది.

-CIFT



డైరెక్టర్ మరియు ఫ్యాకల్టీ తో ట్రైనీలు

# ఐసీఏఆర్ – సిఐఎఫ్టీ లో యాంటీబయాటిక్స్ అవశేషాల గుర్తించేందుకు శిక్షణ

ఆహారపదార్థాల్లో (ఆక్వా, డైయిరీ మొదలైనవి) యాంటీ బయోటిక్స్ అవశేషాలు పెద్ద సమస్యగా మారింది. అవి మనుషుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. అందుకే ఎగుమతులు, వినియోగదారులు విషయంలో ఇదో ప్రధానఅంశంగా ఉంది. వినియోగదారుల ఆరోగ్య భద్రత నేపథ్యంలో యాంటీ బయోటిక్స్ అవశేషాల స్క్రీనింగ్ అత్యంత ముఖ్యమైన విషయం.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ..) తో కలిసి ఐకార్ – సి.ఐ.ఎఫ్.టి., కొచ్చినలోని ఆర్.ఐ.కె.ఐ.ఎల్.టి., యూనివర్సిటీ, ది నెదర్లాండ్స్ ఐకార్సి.ఐ.ఎఫ్.టి., కొచ్చిన సంయుక్తంగా ఫిబ్రవరి 26- మార్చి

2, 2019 మధ్య శిక్షణా కార్యక్రమం నిర్వహించాయి. మొత్తం 10 మంది దీనికి హాజరయ్యారు. ఐకార్ – సి.ఐ.ఎఫ్.టి,., రాష్ట్రానికి చెందిన ఇ.ఐ.ఏ., డిపార్ట్ మెంట్ కు చెందిన 10మందికి శిక్షణ ఇవ్వడం జరిగింది.

యాంటీ బయోటిక్స్ అవశేషాలను గుర్తించడంతో పాటు మైక్రో బయాలజీ పద్ధతుల్లో విశ్లేషించడం ద్వారా గుర్తించడంతో శిక్షణ ఇచ్చారు. నిపుణులు అయిన డాక్టర్. మెర్రిల్ పిక్కేమేట్ మరియు విల్మా డ్రిసేస్ శిక్షణ ఇచ్చారు. థీరీ మరియు ప్రాక్టికల్ రూపంలో శిక్షణ విధానం రూపొందించడం జరిగింది.

శిక్షణలో ముఖ్యంగా ఉత్పత్తులో యాంటీ బయోటిక్స్ అవశేషాలను గుర్తించడంపైనే కేంద్రీకరించారు.మైక్రో బయల్ ప్లేట్స్ టెక్నిక్ లో బాక్టీరియల్ స్ట్రెయిన్ పద్ధతి ఉపయోగిస్తారు. మాక్రోలిడ్స్ మరియు లాక్టమ్స్ ( మైక్రోకోకస్ లీటస్ ఏ.టి.టి.సి.సి. 9341), టెట్రా సైక్లిన్స్, (బాసిల్లస్ సెరికస్ ఏ.టి.సి.సి., 11778), క్వినోలోనస్ యార్చినా రుకేరి (ఎన్‌సీఐఎం13282), సల్ఫోనమైడ్స్ (బాసిల్లస్ ప్యూమలిస్ సీఎస్ 607) మరియు అమినో గ్లైకోసైడ్స్ (బాసిల్లస్ సబ్ టైల్స్ బీజీఏ) వంటి యాంటీ బయోటిక్స్ సమూహాలను గుర్తిస్తారు.

శిక్షణ సమయంలో ఫారం కోళ్లు, సముద్రంలో పట్టిన చేపలపైనా ప్రయోగాలు చేస్తారు. శిక్షణలో కొన్ని ప్రమాణాలు పాటించడం జరుగుతుంది. ఆసక్తికరంగా ఉంటుంది. శిక్షణలో బాగంగా చేసిన ప్రయోగాలు, వాటి ప్రిపరేషన్, ఫలితాల తర్వాత చర్చలు సైతం నిర్వహిస్తారు. ఇందులో పాల్గొన్నవారికి మీడియా, ఇనోక్యులమ్ ప్రిపరేషన్ నేర్పబడుతుంది. ఇక్కడ పరీక్షలు ఓ పెద్ద ఛాలెంజ్. ఒక్కోసారి ఫలితాలు తప్పుదారి పట్టిస్తాయి. పి.హెచ్., ఇనోక్యులమ్ వాల్యూమ్, బఫర్ క్వాంటిటిలో ఉండే స్వల్ప తేడాలు కూడా పరీక్షల్లో తీవ్ర ప్రభావం చూపుతాయి. ఒక్కోసారి యాంటీ బయోటిక్స్ అవశేషాలు విషయంలో ఒకటికి రెండుసార్లు క్రా చెక్ చేసుకోవాల్సి ఉంటుంది.

ఈ శిక్షణలో భాగంగా జంతు ఆహార ఉత్పత్తుల్లో అవశేషాలు, భద్రతా ప్రమాణాలు, నిబంధనల గురించి వివరిస్తారు. యాంటీ బయోటిక్స్ గుర్తించడం, ఖరారు చేయడం, ఎంత మోతాదులో ఉందో వంటి అంశాలపై కోర్సులో భాగంగా చర్చిస్తారు. విలువ, మరియు గుర్తింపు (ఈ.యు., నిర్ణయం 2002/657)అంశాలు కూడా కవర్ చేస్తారు. థియరీలో బాగంగా క్వాలటీ కంట్రోల్, కఠినమైన పరీక్షలు, ఇతర ప్రత్యామ్నాయ పద్ధతులు వాటి పరిమితులపై చర్చిస్తారు.శిక్షణ పొందిన వారు దీని ఆవశ్యకతను గుర్తించారు. అంతేకాదు తమకు దీని వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని.. భవిష్యత్తులో ఉపయోగపడే ఎన్నో కొత్త విషయాలు నేర్చుకోగలిగామన్నారు.

*-CIFT*

# థైరాయిడ్ సమస్యకు త్వరలోనే సహజంగా లభించే సముద్ర ఉత్పత్తుల ద్వారా చికిత్స

హెల్త్ కేర్ ఇండస్ట్రీ సముద్ర ఉత్పత్తులపై ఇటీవల కాలంలో ఎక్కువగా ఆధారపడుతూ వస్తుంది. రకరకాల వ్యాధులకు సముద్రంలో దొరికే జీవరాశుల ద్వారా చికిత్సకు వినియోగిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా మారిన థైరాయిడ్ సమస్యకు సముద్రంలో సహజసిద్ధంగా లబించే వాటితో సెంట్రల్ మెరైన్ ఫిషరీస్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ ( సి.ఎం.ఎఫ్. ఆర్.ఐ.,) త్వరలోనే ఓ నేచురల్ మందును అదుబాటులోకి తీసుకొస్తోంది. సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ., ఇప్పటికే చెక్కర, అర్థరైటిస్ మరియు కొవ్వు అధికంగా ఉన్న వ్యాధి గ్రస్తులకు సహజసిద్ధంగా ఉండే న్యూట్రీషన్ ఫుడ్ సీవీడ్ మరియు గ్రీన్ మజిల్ వంటి వి అందుబాటులోకి తీసుకొచ్చింది


సముద్ర జీవరాశుల నుంచి మందులను తయారుచేయడంపై యువ శాస్త్రవేత్తలకు మూడువారాల పాటు వింటర్ సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ. శిక్షణ తరగతులు నిర్వహించింది. ఈ సందర్భంగా సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ., డైరెక్టర్ డాక్టర్.ఏ. గోపాలక్రిష్ణన్ మాట్లాడుతూ సముద్ర జీవరాశలతో థైరాయడ్ సమస్యను నియంత్రించడానికి న్యూట్రాసిటికల్ ప్రొడక్ట్ ను ఇన్ స్టిట్యూట్ ఆఫ్ థైరాయిడ్ డిస్ ఫంక్షన్ అభివృద్ధి చేసింది. ప్రస్తుతం క్లీనికల్ ట్రయల్స్ లో ఉందని. త్వరలోనే ప్రయోగాలు పూర్తిచేసుకుని వాణిజ్యపరంగా అందరికీ అందుబాటులోకి వస్తుందన్నారు. సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ., త్వరలో సముద్ర జీవరాశులతో మరిన్ని నేచురల్ ఉత్పత్తులు రూపొందిస్తుంది. కాస్మో స్యూటికల్ కూడా ఉన్నాయని డాక్టర్. గోపాలక్రిష్ణన్ తెలిపారు. సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ., ఇప్పటికే రీసెర్చ్ ల్యాబ్ లో తయారైన ఉత్పత్తులకు అనుమతుల కోసం ప్రయత్నిస్తూనే మార్కెట్ లో విక్రయించడానికి పరిశ్రమలోని పలు సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు తెలిపారు. ఫార్మా రంగంలో సముద్రంలో లభించే సహజసిద్ధ జీవరాశులకు మించి డిమాండ్ పెరుగుతోంది. హెల్త్ కేర్ రంగంలో కీలకంగా మారనుంది. అందరి దృష్టిని ఆకర్సిస్తున్న రంగంగా అవతరించింది. మనుషుల ఆరోగ్యానికి సహజపిద్ధంగా లభించే ఉత్పత్తుల యొక్క ప్రాధాన్యతను అంతటా గుర్తించారని గోపాలక్రిష్ణన్ తెలిపారు. వివిధ వ్యాధులకు సంబంధించి చికిత్స కోసం సముద్ర జీవరాశులపై జరుగుతున్న పరిశోధనల్లో సి.ఎం.ఎఫ్. ఆర్.ఐ., ముందువరసలో ఉంది. పలు సంస్థలు, ఏజెన్సీల విశ్వాసాన్ని పొందిన ఏకైక సముద్ర ఉత్పత్తుల పరిశోధనా సంస్థ ఇదని అన్నారు. సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ., ద్వారా ఇప్పటివరకూ నాలుగు న్యూట్రాసిటికల్ ఉత్పత్తులను అభివృద్ధి చేసిందని గతంలోనూ హెల్త్ కేర్ రంగంలో మెరైన్ ఉత్పత్తులకు డిమాండ్ అధికంగా ఉందని డాక్టర్. గోపాలక్రిష్ణన్ అన్నారు.

సి.ఎం.ఎఫ్.ఆర్.ఐ.,కు చెందిన మెరైన్ బయోటెక్నాలజీ డివిజన్ 21 రోజుల వింటర్ స్కూల్ నిర్వహించింది. మెరుగైన ఆరోగ్య సంరక్షణ కోసం సముద్ర జీవుల నుండి జీవపరిణామ సమ్మేళనాలు మరియు అధికవిలువ కలిగిన ఉత్పత్తులను అభివృద్ధి, నిర్వహణపై 21 మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. సముద్ర సహజ ఉత్పత్తులు రంగంలో వివిదదేశాలకు చెందిన నిపుణులు, ప్రఖ్యాత శాస్త్రవేత్తలు సమ్మేళనం సందర్భంగా ఉపన్యాసాలు ఇచ్చారు. అంతేకాదు ప్రాక్టికల్ క్లాసులు సైతం నిర్వహించారు.

డాక్టర్. టి.కె. శ్రీనివాస గోపాల్, సెంట్రల్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ది ఫిషరీస్ టెక్నాలజీ (సి.ఐ.ఎఫ్.టి.,) మాజీ డైరెక్టర్ దీనికి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథి మాట్లాడుతూ, బారతదేశ ఉపఖండం పరిధిలో సముద్ర జలాలతో పాటు, తీరంలోని వెంబడి ఉన్న వృక్ష మరియు జంతుజాలం ఫార్మా, బయోమెడికల్ రంగాలకు ఎప్పటికీ తరగని, అత్యంత విలువైన సంపద అన్నారు. జీవసంబంధ సమ్మేళనాల యొక్క సగటు నిష్పత్తి గత దశాబ్దంలో క్షీణిస్తుంది. అయినప్పటికీ మందులు, బయె మెడికల్ రూపంలో మనుషుల ఆరోగ్యం కాపాడటంలో సముద్ర సహజ ఉత్పత్తులు ప్రముఖపాత్ర పోషిస్తున్నాయి. ఆహారం, ఫార్మా ఇండస్ట్రీలో డిమాండ్ పెరుగుతుంది.వింటర్ స్కూల్ సందర్భంగా మెరైన్ బయోటెక్నాలజీ డివిజన్ హెడ్ శ్రీ.పి.విజయ్ గోపాల్, కోర్స్ డైరెక్టర్ చక్రవర్తి దీనిపై వివరించారు.

*-www.newindianexpress.com*



www.mpeda.gov.in

# There's no seafood as Irresistible as Indian Seafood



From the sparkling Indian seas comes the finest seafood in the world. Enjoy it in abundance throughout the year.

*You haven't tasted the best seafood, if you haven't tasted Indian seafood.*



**The Marine Products Export Development Authority**

(Ministry of Commerce & Industry, Government of India)

MPEDA House, Panampilly Avenue, Kochi - 682 036, Kerala, India

Phone: +91 484 2311979 Fax: +91 484 2313361 E-mail: ho@mpeda.gov.in